మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | గురువారం | 09.07.2026 | సంపుటి : 01 | సంచిక : 184 | పేజీలు : 12 | వెల : 2/-

RAJANNA SIRICILLA | THURSDAY | 09.07.2026 | Volume : 01 | Issue : 184 | Pages : 12 | Cost : 2/-









# నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

### - ఎయిమ్స్‌పై సమీక్షించనున్న మంత్రి

**హైదరాబాద్,జూలై 8 :** కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరా రైంది. గురువారం ఉదయం 10:55 నిమిషాలకు శంషా బాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు మిగతా2లో...

# గోద్రెజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

### ● ఖమ్మం జిల్లాలో ఏర్పాటుపై సిఎంతో చర్చలు ● రేవంత్‌తో భేటీ అయిన గోద్రెజ్ ప్రతినిధులు



**హైదరాబాద్,జూలై 8 :** తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. కమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రేజ్ అగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గా÷-డ్గ÷న్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గా÷-డ్గ÷న్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. మిగతా2లో...



# 20 నుంచి 22 వరకు బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

### అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవాలపై మంత్రి సురేఖ సమీక్ష

**హైదరాబాద్,జూలై 8 :** నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేయాలని ఆధికారులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. జులై 20 నుంచి 22 వరకు ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవాలు జరుగుతాయని వివరించారు. జులై 20 సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవంతో ఈ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు.బల్కంపేట ఎల్లమ్మ దర్శనం అష్టాదశ శక్తిపీఠాల దర్శనంతో సమానమని భక్తుల విశ్వాసం అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బోనాల జాతర, కళ్యాణోత్సవ పోస్టర్లను మంత్రి కొండా సురేఖ మిగతా2లో...

# తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తప్పుదోవ పట్టించే యత్నం ● 2013 లోనే సింగరేణికి అధికారికంగా కేటాయింపు ● మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,జూలై 8 :** సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్‌కు తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు. మిగతా2లో...

# నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్

### - ఎక్స్ వేదికగా రాహుల్ ఆరోపణలు

2లో

# విజయమ్మతో కలిసి వైఎస్సార్‌కు జగన్ నివాళి..!!



**అమరావతి,జూలై 8 :**మాజీ సీఎం జగన్ తన తండ్రి వైఎస్సార్ కు నివాళి అర్పించారు. వైఎస్సార్ జన్మదినం సందర్భం గా కుటుంబ సభ్యులతో కలిసి జగన్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తల్లి విజయమ్మ.. భారతి సహా పలువురు పార్టీ నేతలు జగన్ తో కలిసి నివాళి అర్పించారు. వైఎస్సార్ తీసుకొచ్చిన సంస్కరణలు..అమలు చేసిన పథకాలను పార్టీ నేతలు ప్రస్తావించారు. జగన్ పులివెందులలో రెండో రోజు పర్యటన కొనసాగుతోంది.మాజీ సీఎం జగన్ ఇడుపులపాయలో మిగతా2లో...

# చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

- ● చెరువుల ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయడం లేదు
- ● దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయరా..?
- ● తుమ్మడిహట్టి వద్ద అనుమతులు అంటే ఆనాడే ఎందుకు కట్టలేదు
- ● క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన మిమ్ములను ఉరితీసినా పాపం లేదు
- ● మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీమంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,జూలై 8 :** గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాళీగా ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్కరోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయ వచ్చున్నారు. మిగతా2లో...



### ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో

# ముందడుగు

- రూ.12 కోట్లతో నాగర్‌కర్నూల్ నూతన బస్ స్టేషన్‌కు శంకుస్థాపన
- నాగర్‌కర్నూల్-వనపర్తి మధ్య ఆర్టీసీ సర్వీసుల ప్రారంభం
- ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకొచ్చాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**నాగర్‌కర్నూల్,జూలై 8 :** రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మిగతా2లో...

# ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

- ● సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- ● బిజెపి నేతలతో కలిసి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ



**న్యూఢిల్లీ,జూలై 8 :**ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దుష్ప్రచారం చేస్తో ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్త ం చేశారు. 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకారం తెలి పిందని పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైందని ధ్వజమె త్తారు.బుధవారం) కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీలో కలిశారు. ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్రమంత్రికి బీజేపీ నేతలు విజ్ఞాపనపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పాయల శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ బీజేపీ కిసాన్ మోర్చా నేతలు మిగతా2లో...

# ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తాము చేపట్టిన రైతుగోస ఉద్యమం తర్వాత ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్ వేగవంతం చేసి ఈఅఎకి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్‌లో సరైన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరిస్తే ఈరోజు వరకు 13 నుంచి 14 శాతం బియ్యం కూడా ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. 2024-26 ఖరీఫ్ సీజన్‌లోని బియ్యం ఇంకా ఈఅఎకి చేరలేదని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇదేవిధంగా వ్యవహారిం చారని చెప్పుకొచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ఔఅఆఅ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలు ఇస్తోందని వివరించారు. 2024-26లో రూ.37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చామని వెల్లడించారు. 2026-27లో కూడా సుమారు రూ.23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ధర్నా చేయాలని.. వాస్తవాలు చెబుతామని అన్నారు. కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతుల ధాన్యం ఉత్పత్తి స్థాయికి తగ్గట్లుగా మౌలిక వసతులు పెంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చే సన్నబియ్యంలో 70 శాతం నిధులను కూడా కేంద్రమే ఇస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన పంట సేకరణ విషయంలో 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము చేపట్టిన రైతు గోస ద్వారా రైతుల ఆందోళనను స్వయంగా చూశామని తెలిపారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేశామని అన్నారు. అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరించినందకు కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2013-14లో అప్పటి యూపీఏ- 2లో కాంగ్రెస్ ప్రభుత్వం 24.32 లక్షల మెట్రిక్ టన్నులనూ మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేసిందని ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో కేందప్రభుత్వం 146.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కొన్నదానికంటే 6 రెట్లు ఎక్కువగా మోదీ హయాంలో కొనుగోలు చేశామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వరికి రూ.2369 ఓ÷ూఖ చెల్లిస్తున్నామని, కాంగ్రెస్ హయాంలో వరికి రూ.1300 ఓ÷ూఖ ఇచ్చిందని తెలిపారు. వడ్ల కొనుగోలుకు రూ.34891 కోట్లని తెలంగాణలో ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఇచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలు, రైతుల పక్షాన తాము నిలబడతామని మాటిచ్చారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్రం చేస్తే మర ఆడించి బియ్యం పంపడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఎందుకు పడుతోందని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

# నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్

## ఎక్స్ వేదికగా రాహుల్ ఆరోపణలు



**న్యూఢిల్లీ,జూలై 8** నీట్-యూజీ పరీక్ష వివాదంపై ఇంకా కొనసాగుతుండగానే యూజీసీ-నెట్ సోషియాలజీ ప్రశ్నపత్రంపై మరోసారి లీక్ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా చేసిన ఆరోపణలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూజీసీ-నెట్ పరీక్షకు ముందు 100 పేజీల పీడీఎఫ్ ఒకటి బయటకు వచ్చిందని రాహుల్ గాంధీ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అందులో సుమారు 90 ప్రశ్నల వరకు ఒరిజినల్ సోషియాలజీ క్వశ్చన్ పేపర్‌లోని ప్రశ్నలతో సరిపోలాయన్నారు. ఈ ప్రశ్నపత్రం బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లో సుమారు రూ.2.25 లక్షలకు అమ్ముడుపోయిందని ఆయన ఆరోపించారు. ఇదే నెట్‌వర్క్ సీఎస్ఐఆర్-నెట్, హెచ్‌టీఈటీ, ఏడీఏ వంటి పరీక్షల ప్రశ్నపత్రాలను కూడా సరఫరా చేస్తోందనీ రాహుల్ పేర్కొన్నారు. గత జూన్ 30న జరిగిన ఈ ప్రశ్నపత్రం పరీక్షకు ముందే లీకైందని వచ్చిన మీడియా కథనాలనూ ప్రస్తావించారు రాహుల్. కాగా.. రోహ్‌తక్(హరియాణా)లో ఇద్దరు విద్యార్థి నాయకులు ఓ వీడియోనూ పోస్ట్ చేస్తూ.. పరీక్షకు ముందే బోధించిన 2 ప్రశ్నపత్రాల సెట్లలో ఒకటి అసలు దానితో సరిపోలుతోందని పేర్కొన్నారు. కాగా.. ఈ పరీక్షకు హాజరైన పలువురు అభ్యర్థులు ప్రశ్నపత్రంలో అనేక అక్షర, వ్యాకరణ దోషాలు సహా క్లారిటీలేని ప్రశ్నలున్నాయనే వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించి కొందరు పలు ఉదాహరణలను కూడా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ముఖ్యమైన సామాజిక శాస్త్రవేత్తల పేర్లను తప్పుగా ముద్రించడం సహా సంబంధంలేని ప్రశ్నలను అడిగారని వారు పేర్కొన్నారు. మొత్తం 150 ప్రశ్నల్లో కనీసం 67 ప్రశ్నలు గతంలో నిర్వహించిన 2024 పరీక్షలో వచ్చిన వాటితో పోలి ఉన్నాయని, కనీసం బహుళైచ్ఛిక ప్రశ్నల సమాధానాల క్రమమూ మారలేదని ఆరోపించారు. అయితే.. ఈ ఆరోపణలపై జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందనా రాలేదు.

# తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల-2 బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు.తాడిచెర్ల-2 బ్లాక్‌కు సంబంధించిన అసలు చరిత్రను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ముందుంచారు. 2021 లోనే తాము మైనింగ్ లీజుకు సిద్ధమయ్యామని చెప్తూ సింగరేణి యాజమాన్యం కేంద్రానికి దరఖాస్తు చేసుకుందన్నారు. కానీ, ఆ మైనింగ్ లీజుకు ఆమోదం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నాన్చుతూ ఇప్పటి వరకు ౧÷ళ్లైను పెండింగ్‌లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కంపెనీకి లీజు ఇవ్వకుండా ఇలా ఆపడం సరికాదని తానే స్వయంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. 2024 మార్చి లో అప్పటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, ఈ బ్లాక్‌కు సంబంధించిన పూర్వపరాలన్నింటినీ వివరించామని తెలిపారు. ఆ తర్వాత స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా వినతి పత్రం కూడా సమర్పించారని గుర్తుచేశారు. ఈ మైనింగ్ లీజు ఇవ్వకపోతే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోతుందనే వాస్తవాన్ని కేంద్రం ముందు ఉంచి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పోరాడి ఆ అనుమతులు తెచ్చుకుందని స్పష్టం చేశారు. అదంతా దాచేసి, ఎప్పుడో ఉన్నదానికే తామే కేటాయించామని కేంద్రం ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ఎండగడుతూ.. 2022 లో కోయగూడెంలోని బ్లాక్-3 ని కేంద్రం వేలంలో పెట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు.

# చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇప్పుడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి. అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు.మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది. కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టాలని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్‌ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్దానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్దాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు. తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్దాలు చెప్పారని.. అనుమతు లుంటే ట్టటెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు.

# విజయమ్మతో కలిసి వైఎస్సార్‌కు జగన్ నివాళి..!!

(మొదటి పేజీ తరువాయి)

తన కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ కు నివాళి అర్పించారు. వైఎస్సార్ 77వ జన్మదినం సందర్భంగా తల్లి విజయమ్మ, భారతి సహా పలువురు కుటుంబ సభ్యులు ఇడుపులపాయకు చేరుకున్నారు. రెండు రోజులుగా పులివెందులలో ఉన్న జగన్ ప్రజాదర్బార్ నిర్వహించారు. పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. టెట్ పరీక్ష పైన పలువురు ఉపాధ్యాయులు జగన్ ను కలిసారు. ఈ సమస్య పైన కేంద్రంతో చర్చిస్తామని జగన్ హామీ ఇచ్చారు. అవినాశ్ రెడ్డి సహా పార్టీ నేతలతో స్థానిక అంశాల పైన చర్చించారు. వారికి కీలక దిశా నిర్దేశం చేసారు. స్థానిక ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని.. కేడర్ మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక, ఈ రోజు ముఖ్య నేతలతో కలిసి ఇడుపులపాయకు వచ్చారు.తల్లి విజయమ్మ...కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన జగన్.. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తల్లి విజయమ్మ సైతం ఇందులో పాల్గొన్నారు. జగన్ ను విజయమ్మ ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు. తరువాత ఇడుపులపాయలో ముఖ్యులతో జగన్ సమావేశమయ్యారు. పులివెందులతో సహా రాష్ట్రంలోని అంశాల పైన చర్చించారు. ఇక, వైఎస్సార్ జన్మదినాన్ని వైసీపీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పార్టీ ప్రధాన కార్యాలయంలోనూ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వైఎస్సార్ జన్మదిన వేడుకలు కొనసాగుతున్నాయి. వైఎస్సార్ సేవలను గుర్తు చేసుకుంటున్నారు.

# గోద్రెజ్ అధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

(మొదటి పేజీ తరువాయి)

ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని
ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

(మొదటి పేజీ తరువాయి)

ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌నకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

# 20 నుంచి 22 వరకు బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జులై 21న వైభవంగా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. జులై 22న సాయంత్రం ఘనంగా రథోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులు, సిబ్బందిని మంత్రి ఆదేశించారు.

వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సేవలు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు సురేఖ. పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేయాలని అన్నారు. ట్రాఫిక్ మళ్లింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ సూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పరిశుభ్రత, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి ఏర్పాట్లు పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు స్పష్టం చేశారు. వైద్య శిబిరాల ఏర్పాటు, 108 అంబులెన్స్‌లతోపాటు అత్యవసర వైద్య బృందాలనూ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి వరకు కొత్తగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని కూడా మంత్రులు ప్రారంభించారు. అనంతరం ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, అక్కడి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఇప్పటివరకు 320 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, సుమారు రూ.11,371 కోట్ల మేర ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడి, పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన దురదృష్టకర పరిస్థితులను రాష్ట్రం చూసిందన్నారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం కేవలం మూడు రోజుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించిందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత పదేళ్లలో ఒక్క కొత్త బస్సును కూడా కొనుగోలు చేయలేదని, ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఆర్టీసీని ఆపరేషనల్ నష్టాల నుంచి లాభాల దిశగా తీసుకువచ్చామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయడంతో పాటు బాండ్లు, డీఏలు విడుదల చేశామని, కారుణ్య నియామకాలు చేపట్టి కొత్త ఉద్యోగాల భర్తీ ప్రారంభించామని చెప్పారు. కొత్త బస్సుల కొనుగోలు కూడా కొనసాగుతోందన్నారు. గతంలో విధుల నుంచి తొలగించబడిన ఉద్యోగులను తిరిగి సేవల్లోకి తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ సుమారు 30 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తూ 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ నగరంలో కొత్తగా 375 రూట్లలో బస్సులు నడుపుతూ ప్రతిరోజూ అదనంగా 7 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని, అవసరమున్న ప్రాంతాల్లో మరిన్ని సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తోందని, గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహిళలకు చీరల పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని సాధికారత దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

## మూడు నెలలుగా వేతనాల కోసం ఎదురుచూపులు.. పరిశుద్ధ కార్మికుల ఆందోళన...




**ప్రజావాణి ప్రతినిది, నక్క సునీల్ కుమార్, జులై 08,** సిర్పూర్ (టి): మండలంలోని పారిగాం గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పరిశుద్ధ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రత, వీధుల పరిశుభ్రత వంటి పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నప్పటికీ తమకు రావాల్సిన వేతనాలు ఇప్పటికీ చెల్లించలేదని వాపోయారు. నెలల తరబడి జీతాలు అందకపోవడంతో కుటుంబాల పోషణ భారంగా మారిందని నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడం కూడా కష్టంగా మారిందని కార్మికులు తెలిపారు. పిల్లల చదువుల ఖర్చులు, వైద్య అవసరాలు, ఇతర కుటుంబ వ్యయాలను తీర్చలేక అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎండ, వాన తేడా లేకుండా విధులు నిర్వర్తిస్తున్న తమ పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.

## కొత్త పెన్షన్ల మంజూరులో మాట తప్పిన ప్రజాపాలన ప్రభుత్వం?

**మంథని నియోజక వర్గ ప్రతినిధి జూలై 8, ప్రజావాణి:** కొత్త ఆసరా పెన్షన్ల కోసం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. జూన్ 2న రెండు లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడంతో అర్హులైన లబ్ధిదారుల్లో నిరాశ నెలకొంది. ఇప్పటికే అనర్హులు పొందుతున్న పెన్షన్లను గుర్తించి తొలగించే ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఖాళీ అయ్యే స్థానాల్లో అర్హులకు వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న వేలాది మంది, ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎప్పుడు నెరవేరుతుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.




## ఎస్ ఐ ఆర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏట సంపత్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 8, ప్రజావాణి:** మంథని నియోజకవర్గంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని కోరారు. అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, బీఎల్ఏలు ప్రతి గ్రామం, వార్డులో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి అక్రమాలు జరగకుండా బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళి

- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజలనే తన కుటుంబంగా భావించి, వారి సంక్షేమమే పరమావధిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజానాయకుడిగా ఆయనను కొనియాడారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, మానవతా దృక్పథం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెల్ని శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరట్ల మహేష్ రెడ్డి, రంజాన్ నరేష్, ఉచిడి బాల్ రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, బండారి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు చేసుకోవాలి

- దొండి రమణ



**ఆర్మూర్ టౌన్, జూలై 08(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో కమ్యూనిటీ హాల్లో వీధి ప్రజలకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ఫారాలు నింపడంలో బీఎల్ఏలకు బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ సహకారం అందించారు. ఈ సందర్భంగా దొండి రమణ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిద్దామని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనదని, కొత్తగా ఓటరుగా నమోదు, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు, తప్పుల సవరణ కోసం సంబంధిత ఫారాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దొండి రమణ కోరారు.

# తాడిచెర్ల కోల్ బ్లాక్-2 సింగరేణికి ఎంపీ వంశీ కృష్ణ కృషి ఫలితం

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 8, ప్రజావాణి:** తాడిచెర్ల కోల్ బ్లాక్-2ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్)కు కేటాయించడంలో పెద్దపల్లి ఎంపీ జి. వంశీ కృష్ణ గడ్డం చేసిన నిరంతర కృషి ఫలించింది. కేంద్ర ప్రభుత్వం ఈ కోల్ బ్లాక్‌ను ఎస్ సి సి ఎల్ కు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఈ అంశంపై ఎంపీ వంశీ కృష్ణ గడ్డం ఈ ఏడాది ఫిబ్రవరి 3న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి లేఖ రాసి, తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎస్ సి సి ఎల్ కు తాడిచెర్ల కోల్ బ్లాక్-2ను కేటాయించాలని కోరారు. అనంతరం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి తెలంగాణ ప్రయోజనాలను వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్-2 రాష్ట్రానికి వ్యూహాత్మకంగా, ఆర్థికపరంగా కీలకమని, దీనిని ఎస్ సి సి ఎల్ కు కేటాయిస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి, రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. సింగరేణికి ఉన్న సుదీర్ఘ అనుభవం, బాధ్యతాయుతమైన మైనింగ్ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో సంస్థకు ఉన్న గుర్తింపును కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల కోల్ బ్లాక్-2ను సింగరేణి సంస్థకు కేటాయించేందుకు ఆమోదం తెలపడంతో తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీ జి. వంశీ కృష్ణ గడ్డం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో సింగరేణి మరింత బలోపేతం కావడంతో పాటు ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెరుగుదల, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త ఊతం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.




VAMSI KRISHNA GADDAM
MEMBER OF PARLIAMENT
LOK SABHA
PEDDAPALLI CONSTITUENCY

Subject: Request for Allocation of Tadicherla Coal Block-2 to SCCL in the Interest of Telangana

## అగర్వాల్ ఫౌండ్రీస్ విస్తరణను నిలిపివేయాలి

- కంపెనీని మా ప్రాంతం నుంచి తొలగించాలి.
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి..





**మనప్రజావాణి మెదక్ ప్రతినిధి. జూలై. 8** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాల పరిధిలో ఉన్న ఎం/ఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ విస్తరణను తక్షణమే నిలిపివేసి, ఆ కంపెనీని పూర్తిగా తమ ప్రాంతం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి, ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... అగర్వాల్ స్టీల్ కంపెనీ ఏర్పాటైనప్పటి నుంచి రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కంపెనీ నుంచి వెలువడుతున్న గాలి, నీటి కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ సమస్యలు, గుండె జబ్బులు, ఇతర అనారోగ్య సమస్యలు గ్రామాల్లో పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కంపెనీ నుంచి విడుదలవుతున్న కాలుష్య జలాల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయని, తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందన్నారు. కాలుష్యం ప్రభావంతో వ్యవసాయ భూములు దెబ్బతిని పంటల దిగుబడులు తగ్గిపోతున్నాయని, రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని వివరించారు. పశువులకు కూడా స్వచ్ఛమైన నీరు అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం కంపెనీ విస్తరణకు అనుమతులు ఇస్తే రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల్లోని మరో నాలుగు గ్రామాల ప్రజలు కూడా తీవ్ర కాలుష్య ప్రభావానికి గురవుతారని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయాన్ని పణంగా పెట్టి పరిశ్రమ విస్తరణ చేపట్టడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. కంపెనీ విస్తరణకు సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించడం వల్ల గ్రామస్థులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయలేకపోయారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. భయాందోళనల మధ్య జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను చెల్లుబాటు అయ్యేదిగా పరిగణించరాదని స్పష్టం చేశారు. ఇప్పటికే కంపెనీ విస్తరణపై రెండుసార్లు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని, ఆ రెండు సందర్భాల్లోనూ గ్రామస్థులందరూ ఏకగ్రీవంగా కంపెనీ విస్తరణను వ్యతిరేకిస్తూ తమ అభ్యంతరాలను అధికారులకు తెలియజేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రజల అభిప్రాయాన్ని పక్కనపెట్టి కంపెనీ విస్తరణకు అనుమతులు ఇవ్వడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, రైతుల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కంపెనీ విస్తరణకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తక్షణమే నిలిపివేయాలని, అవసరమైతే కంపెనీని పూర్తిగా ఆ ప్రాంతం నుంచి తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించకపోతే గ్రామస్థులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రంగాయపల్లి, చెట్ల గౌరారం గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.. ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ అరటిపండ్లు బిస్కెట్లు పంపిణీ

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూలై. 8 :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సందర్భంగా సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి (సి హెచ్ సి )లో ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ అరటి పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు సూపర్నెంట్ డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీమంతుల వెంకట రమణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వారు ప్రవేశపెట్టిన పథకాలు కారణంగా ప్రతి ఇంటిలో ఇంజనీరింగ్ విద్యార్థి ప్రతి ఇంటిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకున్న ప్రతి ఒక్కరు అలాగే రోడ్డు ప్రమాదాలు అత్యవసర పరిస్థితిలో 108 ఇంటి వద్దకే ఆరోగ్యం 104 ఉచితంగా రైతులకు విద్యుత్ రైతులకు రుణమాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారు ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రభుత్వాలు మారుతున్న ఆ పథకాలను ప్రవేశ పెడుతూనే ఉన్నారు ఇంకా ప్రవేశపెడతు ఉంటారు ఆ మహానేత జయంతి సందర్భంగా మనం వారిని గుర్తు చేసుకోవడం కాదు వారు మన గుండెల్లో ఎప్పుడూ గుర్తుంటారు ఈ పథకాల అంతటి మహనీయుడి మరువలేని ఈ ప్రజలకు ఆయన చిరస్మరణీయుడు అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ నాగరాజు సత్యనారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నందికొండ శ్రీనివాసరావు, సీనియర్ జిల్లా నాయకులు షేక్ అహ్మద్ బాషా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, ఏనుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.







## వై.ఎస్.ఆర్ కు నివాలర్పించిన ఎమ్మెల్యే కుంభం...

- వైయస్సార్ ఆశలతోనే ప్రజా సంక్షేమ పాలన.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 08** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం రోజు బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి తన జీవితాంతం అంకిత భావంతో పనిచేసిన మహానేత అని కొనియాడారు. రైతులు , పేదలు , మహిళలు , విద్యార్థులు , వృద్ధులు సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి , సంక్షేమ పాలనకు నూతన నిర్వచనం ఇచ్చిన నాయకుడిగా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారన్నారు. ఈ కార్య క్రమంలో భువనగిరి నియోజకవర్గ ప్రజా ప్రతి నిధులు , మండల ప్రజా ప్రతినిధులు , సర్పంచ్‌లు , పీఏసీఎస్ చైర్మన్లు , కాంగ్రెస్ పార్టీ మండల , గ్రామ కమిటీ అధ్యక్షులు , సీనియర్ నాయకులు , అనుబంధ సంఘాల ప్రతినిధులు , పార్టీ కార్యకర్తలు , అభి మానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# నాణ్యమైన విద్యకు చిరునామా... శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దిమా..!

- ఆధునిక విద్యతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది.
- నాణ్యమైన బోధనతో ప్రతిభావంతులను తీర్చిదిద్దుతున్న విద్యాలయం.
- అత్యుత్తమ ఫలితాలు -- క్రమశిక్షణ -- సమగ్ర అభివృద్ధికి స్వాగతలు.
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమ విద్య అందిస్తున్న శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్.
- విద్య, విలువలు, విజయం... మూడు ఒకే వేదికపై
- విద్యార్థుల ప్రతిభను వెలికితీసి విజయపథంలో నడిపిస్తున్న పాఠశాల.

















**సిరిసిల్ల /స్పెషల్ స్టోరీ, ప్రజావాణి.**విద్యార్థుల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సిరిసిల్ల పట్టణం లోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం. విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదిస్తోంది. ఆధునిక సౌకర్యాలతో కూడిన తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, విద్యార్థి కేంద్రిత విద్యా విధానంతో పాఠశాల మంచి ఫలితాలను నమోదు చేస్తోంది.ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారికి వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించడం ఈ పాఠశాల ప్రత్యేకత. ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. పలువురు విద్యార్థులు జిల్లా స్థాయిలో విశేష మార్కులు సాధించి జిల్లా కలెక్టర్ ప్రశంసలు అందుకోవడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తోంది.

పాఠశాల ప్రిన్సిపల్ కం కరస్పాండెంట్ పల్లె రాజు రెడ్డి ఆధ్వర్యంలో విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం, విశాలమైన ఆట స్థలం, క్రీడలు సహపాఠ్య కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించడం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి పాఠశాల తోడ్పడుతోంది.నాణ్యమైన విద్య, ఉత్తమ ఫలితాలు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ముందుకు సాగుతున్న శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తల్లిదండ్రుల విశ్వాసాన్ని పొందుతూ సమాజంలో ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటోంది. విద్య, విలువలు,విజయం,మూడు ఒకే చోట శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అభివృద్ధిలో ప్రిన్సిపల్ కం కరస్పాండెంట్ పల్లె రాజిరెడ్డి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తోంది. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల విశేష గుర్తింపు పొందుతోంది. విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ, తల్లిదండ్రుల విశ్వాసాన్ని సంపాదించిన ఈ విద్యాసంస్థను మరింత ఉన్నత స్థాయి కి తీసుకెళ్లేందుకు రాజిరెడ్డి చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు.

# నిలువు దోపిడీకి నిలయంగా నర్సన్న గుడి...?

- యాదగిరిగుట్ట క్షేత్రం ధర్మం పేరుతో దందా..?
- భక్తుల జేబులు గుల్ల చేస్తున్న సిబ్బంది.
- పట్టించుకోని ఆలయ అధికారులు.
- సిబ్బంది తొలగింపుపై మౌనం.. వెనుక వాటాల వంతు..?
- యాదగిరిగుట్ట దేవస్థానం పై మన ప్రజావాణి ప్రత్యేక కథనం.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 08** శివ శివ ఇదేమి దళారీ వ్యవస్థ అయ్య. పట్టించు కునే నాధుడే లేదా. యాదగిరిగుట్ట క్షేత్రం పవిత్రతకు నిలయం. కానీ , ప్రస్తుతం అక్కడ నెలకొన్న దళారీ వ్యవస్థ భక్తుల పాలిట శాపంగా మారింది. ఈ దుస్థితి నిలువు దోపిడీకి నిలయంగా యాదగిరిగుట్ట క్షేత్రం ధర్మం పేరుతో దందా..? స్వామి దర్శనానికి వెళ్లే సామాన్య భక్తుడి జేబుకు కన్నం వేస్తూ,దళారీలు తమ జేబులు నింపు కుంటున్నారు. ఇది పుణ్యక్షేత్రమా లేక దళారుల అడ్డానా..? అధికార యంత్రాంగం నిద్రమత్తు కళ్లముందే జరుగుతున్న ఈ దళారీ దందా అధికారులకు కనబడటం లేదా లేక వాటాలు అందుతున్నాయా బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉండి,ఈ అరాచకాలను చూస్తూ మౌనంగా ఉండటం అంటే అక్రమాలకు పరోక్షంగా సహకరించడమే. దేవుని దర్శనం కోసం వచ్చే భక్తులు దళారుల దౌర్జన్యానికి గురై , అవమానాల పాలై తిరిగి వెళుతుంటారు. యాదగిరిగుట్ట నరసన్న సన్నిధిలో జరుగుతున్న ఈ దోపిడీని అడ్డుకునే ధైర్యం , చిత్తశుద్ధి ఏ ఒక్క అధికారికి లేదా ప్రజాధనంతో జీతాలు తీసుకుంటున్న అధికారులారా , కళ్లు తెరవండి దళారుల గుప్పిట్లో నుంచి క్షేత్రాన్ని విముక్తం చేయండి. లేదంటే,భక్తుల శాపాలకు మీరే బలి కావాల్సి వస్తుంది. అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని , క్షేత్ర పవిత్రతను కాపాడాలని ఆకాంక్షిద్దాం. యాదాద్రి నరసన్న క్షేత్రంలో నిత్యం దళారులకే అగ్రస్థానమా త్రినేత్రుని త్రినేత్రం ముందే అధికారులకు నిత్యం మామూలమయం. అధికార క్షేత్ర పాలకుడు దీన్ని ఆపేది ఎవరు ఆలయ అధికారులకు నాయకులకు సంబంధించిన వ్యక్తులు కుమ్మక్కై వాళ్లతో వీళ్లు వీళ్ళతో వాళ్లు ఒకే మార్గంలో పయనిస్తూ దళారీ వ్యవస్థను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ఈ ఆలయ అధికారులు వ్యవహరిస్తున్న తీరు భక్తులను నిలువ దోపిడి చేస్తూ దినదిన అభివృద్ధి చెందుతున్న దళారులు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట క్షేత్రం నందు ప్రతిరోజు వేల లాదిమంది భక్తులు అండాళ్ అమ్మవారి సమేత లక్ష్మీ నరసింహుడి దర్శనార్థం నిత్యం యాదగిరిగుట్ట క్షేత్రం వస్తుంటారు. యాదాద్రి క్షేత్రంలో అడుగుపెట్టిన వెంటనే బస్టాండ్ వద్ద ఉన్న ఆటో స్టాండ్ నుంచి ఆలయంలో ప్రవేశించి స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకునే వరకు ఆటో డ్రైవర్లు దళారులు నిత్యం భక్తులకు మాయమాటలు చెబుతూ నిలువు దోపిడీ చేస్తున్న అటు ప్రభుత్వ అధికారులు ఇట్ట ఆలయ అధికారులు. నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారు దీంతో ఇటు ఆటో డ్రైవరు అటు ఆలయంలో దళారులు నిత్యం డబ్బులు సంపాదించుకుంటూ..తమ వ్యసనాలకు ఖర్చు పెట్టు కుంటున్నారు. యాదగిరి గుట్ట క్షేత్రంలో మరీ విడ్డూరంగా ఓ పక్క ఆలయ అధికారులు సెక్యూరిటీ వ్యవస్థకు సంబంధించిన సభ్యులు , ఈఓ ఏఇఓలకు సంబంధించిన వ్యక్తులు , ప్రజానాయకుల వ్యక్తులు ఆలయం వచ్చే భక్తులకు మాయమాటలు చెప్పు కుంటూ ఒక్కొక్క భక్తునికి అంతరాలయ దర్శనం వేయి రూపాయలని చెప్పుకుంటూ అసలు ఎటువంటి టికెట్లు తీసు కోకుండానే రాజ మార్గాన సింహద్వారం గుండా నేరుగా స్వామి వారి గర్భాలయానికి చేరుకొని అడ్డదారిన స్వామి వారి గర్భాలయ అమ్మవారి గర్భాలయ దర్శనాలు భక్తులకు చేయిస్తూ రూపాయలు అర్జిస్తున్నారు అడ్డదారిన వస్తున్న దళారులను సైతం గర్భాలయం వద్ద ఉన్న అధికారులు అడ్డుకట్ట వేయకుండా వారికి వంగి వంగి దండాలు పెడుతూ గర్భాలయ దర్శనానికి అనుమతిస్తున్నారు. దీంతో కొందరు దళారులు తమ ఆడిందే ఆట తాము చేసిందే శాసనం తాము పోయేదే రాజ మార్గం అని ధోరణిలో ఆలయంలో తమ హవా కొనసాగిస్తున్నారు. దీంతో క్యూ లైన్ లో ఉండే సామాన్య భక్తులు ఇదేమి ఘోరం నరసన్న దర్శనానికి గంటలు తరబడి మేము వేచి ఉంటే ఇలాంటి దళారులు నేరుగా అడ్డ దారిని ఎంచుకుంటున్న నువ్వు కూడా చూసి చూడకుండా ఉన్నావా స్వామి అంటూ ఆవేదన చెందుతున్నారు ఆలయ ఈఓ కార్యాలయం వద్దకు వెళితే ఇక్కడ దర్శనాలంటూ సామాన్య భక్తులకు తమకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తే తాము అధికారులను కాబట్టి సామాన్య భక్తులకు కూడా విఐపి దర్శనాలు చేపిస్తా మంటూ సామాన్యుల వద్ద డబ్బులను తీసుకుంటూ వారికి వివిఐపి దర్శనాలు చేస్తున్నారు. అయితే , ప్రోటోకాల్కు సంబంధించిన అధికారులు కాబట్టి గర్భాలయ గడప కాడ ఉండే అధికారులు గానీ ఆలయం లోపల ఉండే అధికారులు గానీ వీరిని ప్రశ్నించకపోవడంతో పిఆర్వో కార్యాలయానికి సంబంధించిన అధికారు లైతే మొత్తం పెత్తనం కొనసాగిస్తుంది. ఒక్కొక్క సమయం నందు ఆలయ అధికార క్షేత్ర పాలక అధికారి వచ్చిన ఈ పిఆర్వోలు కనీసం అధికారిని చూసి కొద్దిపాటి భయాందోళన కూడా గురి కావడం లేదు..ఎందుకంటే తమను ప్రశ్నించేది ఎవరు అంటూ వారు తమలో తామే సంతోషపడుతూ , ఆట చూస్తావురా రాజా అంటూ ఆ నరసన్నకే సలహాలు చేస్తూ నిత్యం వేలాది రూపాయలు ఆర్జిస్తూ..ఆలయ సుత్తికే గండి కొడుతున్నారు. ఇక దీనిపై ఆ ఉగ్ర నరసింహుడు కన్ను తెరుస్తాడో లేక. దేవదాయ శాఖ ప్రత్యేక దృష్టి సాగిస్తుందో వేచి చూడాలి. యాదగిరిగుట్ట క్షేత్ర దళారీ వ్యవస్థను పూర్తిగా అరికట్టాలని చెబుతున్న..ఆయన మాటలు ఎక్కడ ఆచరణలో వస్తున్నట్లు నేడు కనిపించడం లేదు 15 రోజులకు ఒక పర్యాయం స్థానిక శాసన సభ్యులు యాదగిరిగుట్ట దేవస్థానం లోని సీసీ కెమెరాలు పరిశీలిస్తే దేవస్థానం నందు దళారీ వ్యవస్థ ఏ విధంగా తమ అధికారక కార్యచరణ చేపడుతుందో శాసనసభ్యులకు అర్థమవుతుంది.

# మూలసాల గ్రామ కరోబార్ మామిడి కొమురయ్యకు

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఘన నివాళి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 8:**పెద్దపల్లి మండలం మూలసాల గ్రామ కరోబార్ మామిడి కొమురయ్య ఇటీవల రంగంపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం కన్నుమూశారు.ఈ విషాద వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి బుధవారం మూలసాల గ్రామానికి వెళ్లి మామిడి కొమురయ్య పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శంకరయ్య, వంశీ, ఐలయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో జన్మదిన వేడుకలు: కాంగ్రెస్ నాయకుల మర్యాదపూర్వక భేటీ



**మన సమగ్ర ప్రజావాణి జూలై 08 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**చింతకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి కలిసి ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్ఛం అందజేసి, ఎమ్మార్వో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు

- దివ్యాంగ పిల్లలకు వైద్య పరీక్షలు



**రాయికల్: జూలై 08(ప్రజావాణి)** రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగుల పిల్లలకు ఫిజియోథెరపీ ద్వారా వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా భవిత కేంద్రం ఐఈఆర్పి సృజన మాట్లాడుతూ ప్రతి బుధవారం భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్నామని, ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు బెక్కం తిరుపతి, ఐఈఆర్పి పెద్దోల్ల సృజన, పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, పుర్రె రమేష్, దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా

- పోలీస్ హోంగార్డులకు 16 మందికి కాకి యూనిఫామ్ అందించిన జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్.





**పెనుగంచిప్రోలు మన ప్రజావాణి జులై 8** పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈరోజు స్వర్గీయ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా విఎంఆర్ ఫౌండేషన్ అధినేత వట్టెం మనోహర్ హోంగార్డులకు కాకి యూనిఫాం అందజేశారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు, అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ ,రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి చౌడవరపు జగదీష్ పాల్గొని వారి చేతుల మీద కుడా యూనిఫామ్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అలాంటి ముఖ్యమంత్రిని మరల చూడలేమని ఆ కల ఒక జగన్మోహన్ రెడ్డి ద్వారా మాత్రమే నెరవేరుతుం దని తెలియజేశారు...ఈ సందర్భంగా వట్టెం మనోహర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఈరోజు వైయస్సార్ జయంతిని ఒక పండుగలాగా నిర్వహించుకుంటారని వారికి గుర్తుగా వారి పేరు మీద ఒక సేవ కార్యక్రమంగా ఈ రోజు న పోలీస్ హోమ్ గార్డ్ సోదరులకు యూనిఫామ్ అందించడం జరిగిందని తెలియజేశారు..వారితోపాటు ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు.. దివ్వేల రామారావు, గోగుల వెంకయ్య, గంగోలు వినోద్ కుమార్,

# గోల్ షాట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు చిలుకూరు గురుకుల విద్యార్థుల ఎంపిక



**చిలుకూరు జూలై 08(ప్రజావాణి):** మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు)కు చెందిన విద్యార్థులు సిద్ధు (10వ తరగతి--డి), శ్రీశాంత్ (10వ తరగతి--బి) పంజాబ్‌లో 2026 జూలై 10 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న గోల్ షాట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కె. శోభారాణి అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. శోభారాణి,ఎటిపిలు బ్రహ్మచారి, జ్యోతి,పిఈటీలు రాజ్‌కుమార్, మట్టయ్య, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మడిదల జెడ్పీ పాఠశాలకు రూ.1.20 కోట్ల సీఎస్ఆర్ నిధులు

- అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి





**గుమ్మడిదల, జూలై 8(ప్రజావాణి):**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి చొరవ తీసుకుని గుమ్మడిదల జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.1.20 కోట్ల సీఎస్ఆర్ నిధులను సమీకరించారు. తన మిత్రుడి ఎన్‌సీసీ సంస్థ సహకారంతో మొదటి విడతలో రూ.80 లక్షలు, రెండో విడతలో రూ.40 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు చేపట్టగా, ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.బుధవారం నిర్మాణ పనులను చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్ కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ లో ప్రతి ఓటరు స్వచ్ఛందంగా పాల్గొనాలి

- బిఎల్వో, బిఎల్ఏ లకు సహకరించాలి
- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 8 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ కార్యక్రమంలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఈ సందర్భంగా ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాటు ఎనీమరేషన్ ఫామ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) అనే కార్యక్రమం కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో విడుదలవారీగా చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన తెచ్చుకోవాలని, ముఖ్యంగా బిఎల్ఓ, బిఎల్ఏ లు సమగ్ర అవగాహన పెంపొందించుకొని ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు జరగకుండా ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో 2002 సంవత్సర జాబితాను ప్రామాణికంగా తీసుకుంటున్నారు కనుక 2002 సంవత్సరంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, మీ ఓటు హక్కు ఎక్కడ ఉంది అనేది పూర్తి వివరాలు బిఎల్ఓ, బిఎల్ఏ లకు తెలియజేయడం ద్వారా సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనలో అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో కూడా ఉండడం ఎంతో ఉపయోగకరమని, ఆన్లైన్లో కూడా ఉండడం వల్ల ప్రజలు స్వచ్ఛందంగా ఎస్ఐఆర్ ను ఆన్లైన్ ప్రక్రియలో కూడా పూర్తి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఏ, బిఎల్ఓలు, స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు, పలు కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎంజే హాస్పిటల్‌లో ప్రత్యేక న్యూరాలజీ సేవలు ప్రారంభం

- ప్రతి బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య సేవలు
- నరాల వ్యాధిగ్రస్తులకు ఆధునిక వైద్య సేవలు అందించనున్న డాక్టర్ మోసిన్





**ఆర్మూర్ టౌన్, జూలై 08 (మన సమగ్ర ప్రజావాణి) :**ఆర్మూర్ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిజామాబాద్‌లోని ప్రముఖ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నరాల వైద్య నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా ప్రతి బుధవారం ఆర్మూర్‌లోని ఎంజే హాస్పిటల్‌లో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ మోసిన్ రోగులకు వైద్య సేవలు అందించనున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం వెల్లడించింది. మెదడు, వెన్నుపాము, నరాలకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులు డాక్టర్ మోసిన్‌ను సంప్రదించి నిపుణుల వైద్య సలహాలు, అవసరమైన చికిత్స పొందవచ్చని తెలిపారు. తలనొప్పి, మైగ్రేన్, పక్షవాతం, మూర్ఛ, నరాల బలహీనత, చేతులు–కాళ్లలో తిమ్మిర్లు, జ్ఞాపకశక్తి సమస్యలు తదితర నరాల సంబంధిత సమస్యలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నరాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగులు ప్రతి బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్మూర్‌లోని ఎంజే హాస్పిటల్‌ను సందర్శించి డాక్టర్ మోసిన్ వైద్య సేవలను వినియోగించుకోవాలని హాస్పిటల్ యాజమాన్యం కోరింది. ఈ కార్యక్రమంలో ఎంజే హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ మధుశేఖర్ (సీనియర్ జనరల్ అండ్ లాప్రోస్కోపీ సర్జన్) మరియు నరాల వైద్య నిపుణుడు డాక్టర్ మోసిన్ పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి జులై 8:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారితో కలిసి అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ప్రజలే తన కుటుంబమని భావించి, వారి సంక్షేమమే పరమావధిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కోనియాడారు.. సంక్షేమ పాలనతో సరికోత్త చరిత్ర సృష్టించిన మహానీయుడని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా,ఆర్.టి.ఏ మెంబర్ గజ్జెల వెంకన్న,మద్దినేని బేబి స్వర్ణకుమారి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి,సయ్యద్ హుస్సేన్,బోడ్డు బోందయ్య,గౌస్,కిలారు అనిల్,బోమ్మడి శ్రీనివాస్,శ్రీలత, బాలగంగాధర్,అజ్గార్,పంది రాజు తదితరులు పాల్గొన్నారు..

# ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ ప్రారంభం.




**చిత్తూరు జూలై 8 ప్రజావాణి :** ఎస్ వి జూనియర్ కళాశాలలో చిత్తూరు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమైనవని కళాశాల కోఆర్డినేటర్ అనంత కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ 2026- 2027 అకాడమిక్ నందు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమైందని కోఆర్డినేటర్ తెలిపారు. అనంతరం పదవ తరగతి పూర్తికాని వారు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కాని వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ద్వారా అందించే ఒకే సంవత్సరములో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకునే అవకాశం కలదని తెలిపారు. అందుబాటులో ఉన్న కోర్సులు HEC, CEC, MPC, BIPC, గ్రూపులు కలదని ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న అనంతరం పై చదువులకు పై ఉద్యోగాలకు కొనసాగించుటకు అవకాశం కలగని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9177696071,6300558272, ఫోన్ నెంబర్ ని సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

# కొమ్మిడి నర్సింహారెడ్డి సేవలు చిరస్మరణీయం...

- కొమ్మిడి నర్సింహారెడ్డికి ఘన నివాళి.
- నర్సింహారెడ్డి పాడే మోసిన ఎమ్మెల్యే కుంభం అనిల్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 08** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలోని కొమ్మిడి నర్సింహారెడ్డి స్వగృహానికి భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాజీ మంత్రి జానారెడ్డితో కలిసి వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం స్వర్గీయ కొమ్మిడి నర్సింహా రెడ్డి అంతిమ యాత్రలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని , పాడె మోసి మాజీ ఎమ్మెల్యేకు తుది వీడ్కోలు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాల మధ్య వారి అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు , ఇతర పార్టీల రాజకీయ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొమ్మిడి నర్సింహా రెడ్డికి అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ కొమ్మిడి నర్సింహా రెడ్డి ప్రజలకు నీతి , నిజాయితీ , నిబద్ధతతో సేవలందించిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. ప్రజాసేవనే పరమావధిగా భావించి , ప్రజలతో మమేక మై వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచి పోతారన్నారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి , గ్రామీణ ప్రాంతాల పురోగతికి , రైతులు , పేదలు , బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలు , నిబద్ధత , నిరాడంబరతకు ప్రతీకగా నిలిచిన నాయకుడిగా కొమ్మిడి నర్సింహారెడ్డి భావితరాలకు ఆదర్శ ప్రాయులని తెలిపారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో నర్సింహారెడ్డి కీలక పాత్ర పోషించి , ప్రత్యేక తెలంగాణ సాధన కోసం విశేషంగా కృషి చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే పేదల సంక్షేమమే లక్ష్యంగా భూ దానం చేసిన గొప్ప దాతగా ఆయన చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి , మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి , భువనగిరి నియోజక వర్గ ప్రజాప్రతి నిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 07**ఎల్-1 అర్హులకే గృహాల మంజూరు 45 రోజుల్లో నిర్మాణం ప్రారంభించాలి భూమి ఉన్న ఎల్-2 లబ్ధిదారులకు ఎల్-1లోకి అవకాశం ప్రతి సోమవారం నిర్మాణ బిల్లుల విడుదల బేస్‌మెంట్ 600 చదరపు అడుగులు, స్లాబ్ ఏరియా 750 చదరపు అడుగులకు మించరాదు గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యం రామగుండం నియోజక వర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ప్రభుత్వం కంప్యూటర్ ఆధారిత విధానంలో ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీలుగా విభజించిందన్నారు. ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ గృహానికి అర్హులైన వారు ఎల్-1 జాబితాలో ఉంటారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సిఫారసు చేసిన ఎల్-1 దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా గెజిటెడ్ అధికారులు పరిశీలిస్తారని, అర్హత నిర్ధారణ అనంతరం మున్సిపల్ కమిషనర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు చేరుతాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మంజూరు ఉత్తర్వులు జారీ అవుతాయని, మొత్తం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎల్-1 జాబితాలోని 449 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అయితే వారిలో కేవలం 184 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో నిర్మాణాలు వేగంగా కొనసాగుతుండగా, రామగుండం ప్రాంతంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. మంజూరైన లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఇల్లు మంజూరైన 45 రోజులలోపు నిర్మాణం ప్రారంభించకపోతే మంజూరును రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే రద్దు చేసే ముందు సంబంధిత ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, అనంతరం కూడా నిర్మాణం ప్రారంభించకపోతే ఆ ఇళ్లను రద్దు చేసి ఇతర అర్హులైన వారికి కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లులు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా విడుదల అవుతున్నాయని, లబ్ధిదారులు నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే దానికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో మంజూరైన సుమారు 500 ఇళ్లలో కేవలం ఏడు మినహా మిగిలిన వారంతా నిర్మాణాలు ప్రారంభించారని, రామగుండం ప్రాంతంలో మాత్రం నిర్మాణ పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. ఇటీవల ప్రజాప్రతినిధుల ద్వారా అందిన 1,312 మంది లబ్ధిదారుల జాబితాలో విచారణ అనంతరం 607 మంది ఎల్-1 కేటగిరీలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం వారి దరఖాస్తులు గెజిటెడ్ అధికారుల లాగిన్‌లో పరిశీలనలో ఉన్నాయని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. మరో 700 మంది ఎల్-2 కేటగిరీలో ఉన్నారని, వీరికి ప్రస్తుతం ఇంటి స్థలం లేదన్నారు. అయితే ఇంటి స్థలం ఉన్నట్లు సంబంధిత పత్రాలు సమర్పిస్తే వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్హత నిర్ధారించిన అనంతరం ఎల్-1 కేటగిరీకి మార్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఎల్-3 కేటగిరీలో గతంలో ప్రభుత్వ గృహ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉంటారని తెలిపారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్లు మంజూరై నిర్మాణం పూర్తికాని కుటుంబాలకు ప్రభుత్వం మరోసారి సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. బేస్‌మెంట్ స్థాయి వరకు మాత్రమే నిర్మాణం చేపట్టిన వారికి అక్కడి నుంచి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తు చేసుకోని కుటుంబాలు మున్సిపాలిటీలోని ప్రజాపాలన కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆ దరఖాస్తులను హైదరాబాద్‌లో 360 డిగ్రీల పరిశీలన అనంతరం అర్హత నిర్ధారించి జిల్లాకు పంపిస్తారని, అనంతరం సాధారణ విధానంలో మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బేస్‌మెంట్ విస్తీర్ణం 600 చదరపు అడుగులకు మించరాదని, స్లాబ్ ఏరియా 750 చదరపు అడుగులకు మించి ఉండకూడదని స్పష్టం చేశారు. అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణం చేపడితే కంప్యూటర్ ద్వారా బిల్లులు ఆమోదం పొందవని తెలిపారు. మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే ఉండడంతో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజాపాలనలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ గుడిసెలు లేని సమాజం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ట్రాన్స్‌జెండర్లు సహా వివిధ వర్గాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు ప్రభుత్వం భూ పట్టాలు ఇవ్వగా, వారిలో 27 మంది ఎల్-1 కింద, 190 మంది గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, మరో 270 మంది ఇంకా దరఖాస్తు చేయలేదన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసీల్దార్ రవీందర్ రావు, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# స్వర్గీయ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కిడ్నీ రోగులకు ఆర్థిక సాయం చేసిన దువ్వాడ శ్రీధర్







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలో మహానేత వైఎస్సార్ జయంతి వేళ కిడ్నీ బాధితులకు దువ్వాడ శ్రీధర్ బాబా ఆర్థిక సహాయం అందజేశారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా, వారి సేవాస్ఫూర్తిని స్మరించుకుంటూ దువ్వాడ శ్రీధర్ బాబా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పలాస నియోజకవర్గానికి చెందిన నలుగురు నిరుపేద బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున, మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయాన్ని దువ్వాడ శ్రీధర్ బాబా స్వయంగా అందజేశారు. పలాస మండలం తర్లాకోట గ్రామానికి చెందిన శ్రీ కొండల మధు గారికి -- రూ.5,000 వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట గ్రామానికి చెందిన శ్రీ కావళ్ళ శ్రీనివాస్ కు.5,000 వేలు,మందస మండలం నాతుపురం--బొడ్డలూరు గ్రామానికి చెందిన శ్రీ సిర్ల కళ్యాణ్ కు.ఐదు వెలురూపాయలు,పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన సైన కాంతారావు కు రూ.5,000 సేవే మహానేతకు నిజమైన నివాళి”దువ్వాడ శ్రీధర్ బాబా. ఈ సందర్భంగా దువ్వాడ శ్రీధర్ బాబా మాట్లాడుతూ, “మహానేత డా. వైఎస్ రాజశేఖరరెడ్డి గారు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత నాయకుడనీ కొనియాడారు. ఆయన చూపిన మానవతా మార్గం నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు వైద్య చికిత్సలు అత్యంత భారంగా మారుతున్నాయి. అలాంటి కుటుంబాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటం నా బాధ్యత. అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి నా వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తాను. పేదల చిరునవ్వే మనకు అతిపెద్ద సంతృప్తి.” అని పేర్కొన్నారు. ఈ మానవతా సేవా కార్యక్రమంలో దువ్వాడ నవీన్ చౌదరి, రాంనరేష్ జినగ, అన్నెపు విజయ్, లంబాడ మోహన్ నాయుడు, మువ్వల మేఘనాథ్, బైనపల్లి కళ్యాణ్, మువ్వల కామరాజు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సెక్రటరీ (కోఆర్డినేషన్) నిర్వహించిన విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- కాజీపేట--విజయవాడ మూడో రైల్వే లైన్ భూసేకరణపై సమీక్ష





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** న్యూఢిల్లీ కేబినెట్ సెక్రటేరియట్ నుండి సెక్రటరీ (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని, కాజీపేట-- విజయవాడ మూడో రైల్వే లైన్ (విద్యుదీకరణతో సహా) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి కాజీపేట-- విజయవాడ మూడో రైల్వే లైన్ విద్యుదీకరణ ప్రాజెక్టు కోసం పెండింగ్‌లో ఉన్న 0.786 హెక్టార్ల భూసేకరణను 2026 మే నెలలో పూర్తి చేసి సమస్యను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్డీసి సదానందం, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ కృషి చిరస్మరణీయం:

● ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 8:**దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు.బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద, అలాగే సుల్తానాబాద్ మున్సిపాలిటీ తొలి వార్డు సుగ్లాంపల్లిలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు.ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలతో పాటు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఔటర్ రింగ్ రోడ్డు, రాజీవ్ రహదారి వంటి అభివృద్ధి పనులను చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. ఇవి కేవలం పథకాలు లేదా నిర్మాణాలు మాత్రమే కాదని, వైఎస్సార్ దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనాలని పేర్కొన్నారు.వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అన్నయ్య గౌడ్ మున్సిపల్ చైర్మన్లు, నుగిల్లా మల్లయ్య కౌన్సిలర్లు, అమ్రేష్ సుభాష్ శ్రీకాంత్ క్రాంతి ఈర్ల స్వరూప పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సురేష్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం

● జనగామ జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ పి బెన్ శాలోం





**తొర్రూర్ జులై 8(ప్రజావాణి)**ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జనగామ రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ శాలోం, అన్నారు. బుధవారం తొర్రూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న సమావేశం మందిరంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ అడిషనల్ కలెక్టర్ హాజరై బి ఎల్ వో లు, సూపర్వైజర్లు, జిపిఓ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లు అందరు ప్రతిరోజు ,తప్పనిసరిగా 100 ఫారములు డిజిటలైజేషన్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ఎన్యూమరేషన్ ఫారములు నింపాల్సిన బాధ్యత ఓటరుదే అని ఆయన పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ను వేగవంతం చేయాలని ,అందరి భాగస్వామ్యంతో ఇట్టి ప్రక్రియ వారం రోజులలో పూర్తి గావించాలని ఆయన గుర్తు చేశారు. ఈ అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ తహశీల్దార్, గడీల శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ నరసయ్య, సి డి పి ఓ,ఏపీఎం, జిపిఓ లు రెవిన్యూ, ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి...!

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
● ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలో అమలవుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను శాఖల సమన్వయంతో వంద శాతం లక్ష్యంతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వైద్య అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జాతీయ నులి పురుగుల నివారణ, డెంగ్యూ నివారణ, టిబి ముక్త్ భారత్, సంకల్ప్ కార్యక్రమాల అమలు, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణ, ఆసుపత్రులలో మౌలిక వసతులు, క్షేత్ర స్థాయి వైద్య సేవలపై వైద్య, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు జాతీయ నులి పురుగుల నివారణ, సంకల్ప్ కార్యక్రమం, టిబి ముక్త్ భారత్, డెంగ్యూ నివారణ కార్యక్రమాల అమలు, లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందించాలని, ఏ కారణంతోనైనా మాత్రలు తీసుకోలేని వారికి జూలై 20న నిర్వహించే మాప్-అప్ కార్యక్రమంలో తప్పకుండా మాత్రలు అందించాలని సూచించారు.అంగన్‌వాడీ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, డిగ్రీ కళాశాలలు, వృత్తిపరమైన కళాశాలలు, సంక్షేమ శాఖలు ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, కళాశాల, విద్యాసంస్థకు ఏ వైద్య బృందం వెళ్లాలనే అంశంపై ముందుగానే పకడ్బందీగా మ్యాపింగ్ చేయాలని, ప్రతి బృందానికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలని తెలిపారు.పిల్లలకు నిర్దేశిత మోతాదు లోనే మాత్రలు అందించాలని, నులిపురుగుల ఇన్ఫెక్షన్లు, రక్తహీనత నివారణలో ఈ మాత్రలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. 99 శాతం కవరేజీ సాధించడం సరిపోదని, మిగిలి పోయే ఒక శాతం కూడా నష్టం కలిగించే అవకాశం ఉందని, అందువల్ల వంద శాతం కవరేజీయే అధికారుల లక్ష్యంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సంకల్ప్ కార్యక్రమం ద్వారా 2027 నాటికి శిశు మరణాల రేటు (ఐఎంఆర్)ను తగ్గించాలని, ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ఐఎంఆర్ 9గా ఉందని, దానిని మరింత తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సూపర్వైజర్లు బాధ్యతాయుతంగా పనిచేసేలా వారికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలని, రోగులు, వారి కుటుంబ సభ్యులతో వైద్య సిబ్బంది ఓర్పుగా, మర్యాదగా వ్యవహరిస్తూ అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు.గర్భిణీలకు నాలుగు తప్పనిసరి ఏఎన్‌సీ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని, హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యసేవలు అందించే ఆసుపత్రులకు రిఫర్ చేయాలని ఆదేశించారు. రక్తహీనత, బహుళ గర్భ ధారణలు శిశు మరణాలకు ప్రధాన కారణాలుగా ఉన్నందున వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గిరిజన ప్రాంతాలు, మారు మూల గ్రామాల్లో మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్), శిశు మరణాల రేటు (ఐఎంఆర్) తగ్గించడం ప్రతి వైద్యాధికారికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్లక్ష్యం కారణంగా తల్లి లేదా శిశు మరణం సంభవించినట్లు తేలితే సంబంధిత వైద్య అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఆసుపత్రులకు అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పిస్తోందని, అందుకు తగిన ఫలితాలు రావాలని, నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. డీఎంహెచ్‌వో, డీసీహెచ్ఎస్ పరిధిలోని ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలు అవసరం ఏవైనా ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలని, వాటిని వ్యక్తిగతంగా పరిశీలించి వీలైనంత త్వరగా ఆమోదిస్తానని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పరిపాలనా సమావేశం నిర్వహించి పెండింగ్ అంశాలను పరిష్కరించాలని సూచించారు.టిబి ముక్త్ భారత్ కార్యక్రమం క్రింద జిల్లా లోని హైరిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తూ, పరీక్షల వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. యాక్టివ్ టిబి కేసులను నిరంతరం ట్రాక్ చేయాలని, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. మొబైల్ ఎక్స్‌రే యూనిట్లు అన్నీ సక్రమంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.డెంగ్యూ నివారణపై ఇప్పటికే సమన్వయ సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మెడికల్ కిట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. మున్సిపల్ ప్రాంతాలతో పాటు గ్రామాల్లో చివరి కాలనీల వరకు ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని, గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.వైద్యాధికారులు తాము వైద్యులే కాకుండా పరిపాలనా అధికారులమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రజలతో, రోగులతో ప్రశాంతంగా, మర్యాదగా మాట్లాడాలని, రాబోయే మూడు నుంచి నాలుగు నెలలు మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల పనితీరును పరిశీలించాలని ఆదేశించారు.డయాగ్నస్టిక్ హబ్‌లలో ఎదురవుతున్న సమస్యలను నిరంతర ఫాలోఅప్ ద్వారా పరిష్కరించాలని, డయాగ్నస్టిక్ హబ్‌లలోని యంత్రాలు అన్నీ సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే అత్యంత వేగంగా పరిష్కరించాలని సూచించారు..ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డీసీహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రావు, డాక్టర్ ప్రదీప్ బాబు, ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు, ఆర్ఎంఓ జిజిహెచ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ మోతియా, డాక్టర్ రాజశేఖర్ అరుణ, డెమో సుబ్రహ్మణ్యం, వైద్యాధికారులు, మునిసిపల్ కమీషనర్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలులో సెక్షన్ 30 అమలు అనుమతి లేనిదే సభలు, ధర్నాలు నిషిద్ధం......ఎస్ఐ అర్జున్ హెచ్చరిక..!



**పెనుగంచిప్రోలు జులై 8 మన ప్రజావాణి:**ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ వారి యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉన్నందున, పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలు ఎటువంటి బహిరంగ సభలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించకూడదని పెనుగంచిప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ అర్జున్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అనుమతి తప్పనిసరి:పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, నిరసనలు లేదా ఊరేగింపులు చేపట్టాలన్నా ముందస్తుగా పోలీసు వారి నుంచి ఖచ్చితమైన లిఖితపూర్వక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.నిబంధనలను ఉల్లంఘించి, ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి మీటింగ్‌లు నిర్వహించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణానికి ఎలాంటి భంగం కలగకుండా చూసేందుకు, ప్రజల భద్రతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.కావున స్థానిక నేతలు, ప్రజాసంఘాలు, మరియు గ్రామ ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి, చట్టాన్ని గౌరవించాలని ఎస్ఐ అర్జున్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

# ఎస్ఐఆర్ అమలులో లోపాలు సరిదిద్దాలి

● బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బలరాం



**పటాన్‌చెరు, జూలై 8 (ప్రజావాణి):** కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలులో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం కోరారు. తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ దరఖాస్తులు నింపే విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అవసరమైతే ప్రతి బూత్ పరిధిలో 2002 ఓటరు జాబితాలను పోస్టర్ల రూపంలో ప్రదర్శించాలని సూచించారు. దీంతో ప్రజలు తమ వివరాలను సులభంగా పరిశీలించుకుని దరఖాస్తులను సక్రమంగా నింపుకునే అవకాశం ఉంటుందన్నారు.బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)తో పాటు అదనపు అధికారిని నియమించి, ఎస్ఐఆర్ దరఖాస్తులను ప్రభుత్వ సిబ్బందే నింపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం అవగాహన లేక కొందరు ఫారాల్లో పొరపాట్లు చేసే అవకాశం ఉందని, అలాంటి తప్పిదాల వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి బూత్‌లో అదనపు అధికారిని నియమించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడంతో పాటు దరఖాస్తుల భర్తీలో సహాయం అందించాలని ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వాన్ని బలరాం విజ్ఞప్తి చేశారు. దీంతో ఓటర్ల ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పంటల బీమాతో రైతుకు భరోసా

● జూలై 15లోగా వేరుశనగ, టమోటా.. జూలై 31లోగా కంది, రాగి.. ఆగస్టు 15లోగా వరి బీమాకు దరఖాస్తులు
● ఈ-పంట నమోదు తప్పనిసరి.



**మన ప్రజావాణి చౌడేపల్లి, న్యూస్:జూలై 8**ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల కారణంగా రైతులు నష్టపోకుండా ఆదుకునేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పంటల బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పుంగనూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) సి. శివకుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. పుంగనూరు డివిజన్ పరిధిలోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం మండలాల రైతులు నిర్దేశిత గడువులోపు ప్రీమియం చెల్లించి పంటల బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద వేరుశనగ, టమోటా పంటలకు జూలై 15 వరకు, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFB) కింద కంది, రాగి పంటలకు జూలై 31 వరకు, వరి పంటకు ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.పంటల వారీగా బీమా, రైతు చెల్లించాల్సిన ప్రీమియం వివరాలను వెల్లడించారు. వేరుశనగ పంటకు ఎకరాకు రూ.28 వేల బీమా ఉండగా రైతు రూ.560 ప్రీమియం చెల్లించాలి. టమోటా పంటకు ఎకరాకు రూ.30 వేల బీమా, రైతు ప్రీమియం రూ.1,500. కంది పంటకు ఎకరాకు రూ.20 వేల బీమా, ప్రీమియం రూ.400. రాగి పంటకు ఎకరాకు రూ.17 వేల బీమా, ప్రీమియం రూ.170. వరి పంటకు ఎకరాకు రూ.42 వేల బీమా ఉండగా రైతు రూ.840 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.ఈ సందర్భంగా చౌడేపల్లిలో నిర్వహించిన ఆర్ఎస్‌కే ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఏడీఏ సి. శివకుమార్ మాట్లాడుతూ, రైతులు సాగు చేసిన అన్ని పంటలను ఈ-పంట (డీసీఎస్ క్రాప్ బుకింగ్) ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పంటల నమోదు పూర్తయిన రైతులకే బీమా ప్రయోజనాలు సక్రమంగా అందుతాయని స్పష్టం చేశారు.రైతులందరూ చివరి తేదీల కోసం వేచి చూడకుండా ముందుగానే ప్రీమియం చెల్లించి పంటల బీమా పొందాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని చౌడేపల్లి మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ కోరారు.

# బొమ్మక్ కళ్యాణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బాచారం లక్ష్మినర్సింహ్మా స్వామి దేవాలయం కమిటీ



**మేడిపల్లి జూలై 08( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్--10,బోడుప్పల్ డివిజన్--11 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మక్ కళ్యాణ్ కుమార్ ని బాచారం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీ కల్లెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,పూలమాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా బొమ్మక్ కళ్యాణ్ కుమార్ దేవాలయ కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మామిడాల అశోక్ కుమార్‌కు కన్నీటి నివాళులర్పించిన మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జులై 8, ప్రజావాణి:**గోదావరిఖని తిరుమల్ నగర్‌లో మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ భౌతిక కాయాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, అశోక్ కుమార్ సహకార రంగంలో ఎంతో నిబద్ధతతో పనిచేసి రైతులకు విశేష సేవలందించారని, ఆయన మరణం సహకార రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, దేవళ్ల విజయ్ కుమార్, ఇతర డైరెక్టర్లు, సంఘ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని అశోక్ కుమార్ కు కన్నీటి నివాళులర్పించారు

# విద్యుత్ షాక్ తో మూగజీవాలు మృతి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 8, ప్రజావాణి:** విద్యుత్ షాక్ తో మూగ జీవాలు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం 11 గంటలకు ఖానాపూర్ లో చోటుచేసుకుంది. మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన జిల్లా శ్రీనివాస్ తన మేకలను మేతకు తీసుకువెళ్లగా అదే గ్రామానికి చెందిన దేవుని శ్రీనివాస పొలం వద్ద కరెంటు తీగ అకస్మాత్తుగా ఒకేసారి మూగజీవాల మీద పడడంతో జిల్లా శ్రీనివాస్ చెందిన రెండు మూగజీవాలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన మూగజీవాల విలువ సుమారుగా 40 వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పశు వైద్య అధికారి, విద్యుత్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి బాధితుడికి నష్ట పరిహారం అందేలా చేయాలని గ్రామస్తులు కోరారు. ఒకేసారి రెండు మూగజీవాలు మృత్యువాత పడడంతో బాధితుడు జిల్లా శ్రీనివాస్ తీవ్రమైన బాధను వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రజానాట్య మండలి మహమ్మద్ నిస్సార్ ఆరవ వర్ధంతి వేడుకలు



**మేడిపల్లి జూలై 08( మన ప్రజావాణి)** తెలంగాణ ప్రజానాట్యమండలి ముద్దు బిడ్డ మహమ్మద్ నిస్సార్ ఆరవ వర్ధంతి వేడుకలు పీర్జాదిగూడ లోని బస్ డిపో వద్ద తెలంగాణ ప్రజానా ట్యమండలి మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు .ఈ వేడుకలకు మేడ్చల్ జిల్లా తెలంగాణ ప్రజానా ట్యమండలి కార్యదర్శి వెంకటాచారి పాల్గొని మహమ్మద్ నిస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా నిస్సార్ మనకు దూరమైన ఆయన రాసిన వేలాది పాటలు ప్రజలలో బతికే ఉన్నాయని తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీర తెలంగాణ రగిలే విప్లవాల కిల్లరా పండు వెన్నెలలోన వెన్నెలలోన పేదలు వేసుకున్న గుడిసెలకోసం పాటలు రాసి ప్రజల్లో ఉత్తేజాన్ని నింపిన నిస్సార్ కి జోహార్లు తెలిపారు.ప్రజానా ట్యమడలి అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ శిక్షణా తరగతులలో అనేక పాటలు మాటలు ఆటలు నేర్పించిన నిసారన్నకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు జంగిడి లక్ష్మి,బీసీ సంఘం అధ్యక్షులు బాపి రాజు,రమా తార,నర్సమ్మ, ఇస్తారి,సైదమ్మ,సోమరాజు,అండాలు,సరిత,భూతం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాధకు అండగా నిలిచిన ఎండీఆర్ ఫౌండేషన్.. గౌరవప్రదంగా అంత్యక్రియలు





**పటాన్చెరు,జూలై 8, (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో గత వారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన విషాదాన్ని కలిగించింది. స్థానికుల సమాచారం మేరకు బాధితుడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి మృతుడి వివరాలు తెలుసుకునేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించారు. అయితే నాలుగు రోజుల పాటు ఎవరూ గుర్తించకపోవడంతో పాటు, సంబంధిత మిస్సింగ్ కేసు కూడా నమోదు కాకపోవడంతో మృతుడు అనాధగానే మిగిలిపోయాడు.ఈ విషయం తెలుసుకున్న ఎండీఆర్ ఫౌండేషన్ మానవీయ దృక్పథంతో స్పందించి, సంబంధిత అధికారుల అనుమతితో మృతదేహానికి అన్ని సంప్రదాయాల ప్రకారం గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, అనాధలకు చివరి సంస్కారాలు నిర్వహించడం కూడా సమాజం పట్ల తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. జీవించి ఉన్నప్పుడు సేవ చేయడం ఎంత గొప్పదో, మరణానంతరం గౌరవప్రదమైన వీడ్కోలు ఇవ్వడం కూడా అంతే గొప్ప మానవత్వమని పేర్కొన్నారు.అనాధలు, నిరాశ్రయులకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను ఎండీఆర్ ఫౌండేషన్ నిరంతరం కొనసాగిస్తోందని తెలిపారు.

# నేలకొండపల్లిలో ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రేగూరి వాసవి జన్మదిన వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూలై 8 బుధవారం**ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గంలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వాసవి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడాలి గోవిందరావు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ కార్యదర్శి వాసవి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వాసవి క్లబ్ తో పాటు అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు పలువురు నేతలు సర్పంచులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని,జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య,ఖమ్మం జిల్లా సెక్రెటరీ రేగురి వాసవి,జిల్లా కాంగ్రెస్ నాయకులు, మామి డి వెంకన్న, కుక్కల హనుమంతరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రీపోతుల సత్యనారాయణ,దోసపాటి శేఖర్, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్,యడవల్లి సైదులు,మానుకొండ దుర్గారావు,కందిమల్ల హరి, ఈవూరి శ్రీనివాసరెడ్డి,సూరేపల్లి రవి, వివిధ గ్రామాల సర్పంచులు రాయపూడి రామారావు,దుదేల పవన్, బాణవత్ సైదులు , గుండపనేని లక్ష్మణరావు,కుక్కల నరేష్,లక్కం ఏడుకొండలు , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాజా మియా, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు గోపి ఉపేందర్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,జంగం లక్ష్మీనారాయణ,గండు సైదులు, పొట్ట పెంజర్ రవి, నరసయ్య యాదవ్, కొమ్మనబోయిన సీతారాములు, షేక్ సుభాన్,చెరుకు రంగయ్య,కొమ్మూరు నరేష్, తదితరులు పాల్గొన్నారు..

# పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ వంద శాతం జరగాలి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయినట్లు, పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు ఓటర్లచే పూరించి తిరిగి బిఎల్ఓకి ఇవ్వడం వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు వివరాలు, ఓటరుచే పూర్తిచేసిన మీదట తిరిగి బిఎల్ఓకు అప్పగించడం కీలకమని అన్నారు. ఓటరు వివరాలతో పూర్తిచేసిన ఫారాలు బిఎల్ఓ తీసుకున్న మీదట అట్టి ఫారాలు డిజిటలైజేషన్ చేస్తారని, ఇట్టి వారి పేర్లు మాత్రమే ఓటరు డ్రాఫ్ట్ రోల్ లో వస్తాయని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు పూర్తి చేసి అందించని ఓటరు పేర్లు డ్రాఫ్ట్ రోల్ లో వుండే విధంగా ప్రతి ఒక్క ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి అందించాలని, ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, ఆల్ల రాంబాబు, కోడిరెక్క ఉమాశంకర్, బిఆర్ఎస్పి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టి ప్రతినిధి డి. తిరుపతి, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ద్వారా మరింత సేవలు అందించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 08** అంగన్వాడీ కేంద్రాల ద్వారా మరింత సేవలు అందేలా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం రోజు అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మహిళా , శిశు , వికలాంగుల ,వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు వారీగా సీడీపీఓలు,సూపర్వైజర్లు సమయ పాలన పాటిస్తూ అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాల్సిన అన్ని సేవలు అర్హులైన లబ్ధి దారులకు వంద శాతం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రీ-స్కూల్ పిల్లలు సర్వే ప్రకారం ప్రతిరోజూ కేంద్రాలకు హాజరయ్యేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని , అంగన్వాడీ కార్యకలాపాల్లో పార దర్శకతను పాటించాలని తెలిపారు. పోషణ ట్రాకర్ , ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లలో లబ్ధిదారుల వివరాలు ఒకే విధంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని , ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) ద్వారా మంజూరైన అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులను ఎంపీడీఓలు , తహసీల్దార్ల తో సమన్వయం చేసుకుని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీడీపీఓలు , సూపర్వైజర్లు తమ నెలవారీ టూర్ డైరీలను ప్రతి నెల జిల్లా కార్యాలయానికి తప్పని సరిగా పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్ , సీడీపీఓలు వెంకటరమణ , శైలజ , జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది , సూపర్వైజర్లు , పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాలకు కట్టుబడి పనిచేద్దాం

- ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు





**మన ప్రజావాణి చౌడేపల్లి జూలై 08** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను చౌడేపల్లి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద భారీ కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతు, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత వైఎస్సార్ సేవలను ప్రజలు ఎన్నటికీ మరువరని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచాయని, ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాల వద్ద కూడా స్థానిక నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు కేక్ కటింగ్, మిఠాయిల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణరెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు దామోదర్‌రాజు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రుక్మిణమ్మ, విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, మండల ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, నాయకులు జంగాలపల్లి రమణ, షంషీర్, రంగన్న, మంజునాథ్, అనుప్రియ, యశోద, శ్రీరామ్, భరత్, వరుణ్, పవన్ రాయల్, టింకు, పాల గంగిరెడ్డి, హరిబాబు, నారాయణరెడ్డి తదితరులు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11 రోజుల తర్వాత ఇంటికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

- రేండ్లగూడలో విషాదం.. కన్నీరు మున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు
- దుబాయ్ నుంచి పార్థివ దేహం రప్పించడంలో మగ్గిడి తిరుపతి ప్రత్యేక చొరవ
- మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్





**జన్నారం, ప్రజావాణి** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన మంత్రి మహేష్ (42) మృతదేహం బుధవారం మధ్యాహ్నం స్వగ్రామానికి చేరుకుంది. కుటుంబ పోషణ, భార్యా పిల్లల భవిష్యత్తు కోసం దుబాయ్‌కు వెళ్లిన మహేష్ గత నెల 29న అనారోగ్యంతో మృతి చెందినట్లు ధర్మారం గ్రామ గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మగ్గిడి తిరుపతి తెలిపారు.

దుబాయ్‌లో అధికారులతో, కంపెనీ ప్రతినిధులతో చర్చలు

మహేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు తాను ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు మగ్గిడి తిరుపతి తెలిపారు. దుబాయ్‌లో ఉన్న మంత్రి విజయ్ సహకారంతో సంబంధిత అధికారులు, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసి 11 రోజుల అనంతరం పార్థివ దేహాన్ని ఇంటికి చేర్చినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

"డబ్బులు సంపాదించి వస్తాడనుకున్నాం... శవమై వచ్చాడు"

మృతదేహం ఇంటికి చేరగానే మహేష్ భార్య మంత్రి ప్రేమలత, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. "డబ్బులు సంపాదించుకొని వచ్చి మా జీవితాలను బాగు చేస్తాడనుకున్నాం.. కానీ శవమై తిరిగి వచ్చాడు" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి వద్ద విషాద వాతావరణం నెలకొంది.

సాయంత్రం అంత్యక్రియలు

మహేష్‌కు బుధవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించినట్లు మాల మహానాడు మండల అధ్యక్షుడు దాముక కరుణాకర్, నాయకుడు బండ దేవేందర్ తెలిపారు.

ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకొని ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు మగ్గిడి తిరుపతి కోరారు.

మగ్గిడి తిరుపతి చొరవపై అభినందనలు

మహేష్ మృతదేహాన్ని 11 రోజుల తర్వాత స్వగ్రామానికి తీసుకురావడంలో ప్రత్యేకంగా కృషి చేసిన మగ్గిడి తిరుపతిని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, బంధువులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ఆపరేషన్ ముస్కాన్ ను సమర్ధవంతంగా అమలు చేయాలి...

- బాల కార్మికత్వ నిర్మూలనకు కృషి చేయాలి.
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 08** ఆపరేషన్ ముస్కాన్‌ను సమర్ధవంతంగా అమలు చేసి బాల కార్మికత్వ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా , శిశు , వికలాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు అధ్యక్షతన ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్య క్రమంలో ఎంతమంది బాలలను గుర్తించి రక్షించి , వారి స్వస్థలాలకు సురక్షితం గా పంపించారనే వివరాలను సమీక్షించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వ హించేందుకు ఏర్పాటు చేసిన బృందాలు సమన్వయంతో పని చేయాలని , చేపట్టిన చర్యలు ప్రతిరోజూ ప్రజలకు తెలియజేసే విధంగా పత్రికల్లో ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని వాణిజ్య సంస్థలు , హోటళ్లు , దుకాణాల యజమానులు తమ సంస్థల ముందు "మా వద్ద 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో నియమించము" అనే సందేశంతో నేమ్ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేలా సంబంధిత శాఖలు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ , ఆపరేషన్ స్మైల్ కార్య క్రమాల్లో రక్షించబడిన బాలల సంరక్షణ , పునరావాసం కోసం ప్రత్యేక షెల్టర్ హోమ్ ఏర్పాటు దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బాల కార్మికత్వం , బాలల అక్రమ రవాణా , బాలల పై దోపిడీ వంటి ఘటనలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ , బాలల సంక్షేమ కమిటీ (సి డబ్ల్యు సి) చైర్మన్ జయశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్ , జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి , అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు , పోలీసు శాఖ అధికారులు , స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు , చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతి నిధులు , జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ సిబ్బంది , చైల్డ్‌లైన్ సిబ్బంది , జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఇతర సంబంధిత శాఖల ప్రతి నిధులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళి

- ముస్సిపల్ చైర్మన్ తూ శ్రావణ్ కుమార్, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మోత్కూర్ రవీంద్ర చారి



**తొర్రూర్‌జులై 8 (ప్రజావాణి)** దివంగత మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం, తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి రవీంద్రచారి, మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేశాడని వారు కొని ఆడారు. వైయస్సార్ ఇప్పుడు మన మధ్య లేకున్నా, ఆయన యొక్క సేవలు రెండు తెలుగు రాష్ట్రాల్లో శిరస్మరణీయమని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో గొప్ప నేతగా ఎదిగి 2004లో మొదటిసారిగా ముఖ్యమంత్రి అయ్యి, మళ్లీ రెండోసారి గెలిచిన అనంతరం, హెలికాప్టర్ ప్రమాదంలో, తను ప్రాణాలు కోల్పోవడం, ఉమ్మడి రాష్ట్ర ప్రజల్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఇలాంటి గొప్ప ముఖ్యమంత్రిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వైయస్సార్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

- బాగున్నావా రవీందర్ అని పలకరించిన కేసీఆర్
- రవీందర్ భుజం తట్టి ప్రోత్సహించిన గులాబీ బాస్
- బాగున్నాను సార్ అంటూ తెలిపిన చిర్రా రవీందర్
- దూసుకువెళ్లాలని సూచించిన భారాస దళపతి
- కేసీఆర్ ను మళ్లీ సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు
- భారాస బంపర్ మెజార్టీతో విజయం సాధించబోతుంది
- శేరిలింగంపల్లి ఉద్యమనాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి,జూలై 08(మన సమగ్ర ప్రజావాణి):**-భారాస అధినేత కేసీఆర్ ను శేరిలింగంపల్లి ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. ఏఐజీ హాస్పిటల్ లో హిమాన్నును పరామర్శించిన అనంతరం తిరుగు పయనం అవుతున్న సందర్భంలో చిర్రా రవీందర్ యాదవ్ కేసీఆర్ ను ప్రత్యేకంగా కలిశారు. చిర్రా రవీందర్ యాదవ్ ను చూసిన కేసీఆర్ బాగున్నావా అంటూ పలకరించారు. చిర్రా రవీందర్ యాదవ్ భుజం తట్టి కేసీఆర్ ప్రోత్సాహాన్ని అందించారు. యువకుడివి, మరింత దూసుకువెళ్లాలని చిర్రా రవీందర్ యాదవ్ కు సూచించారు. సరదాగా కొద్ది సేపు కేసీఆర్ ముచ్చటించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, కేసీఆర్ చేసిన సంక్షేమాన్ని ఎవరూ చెరపలేరని, వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీ సాధిస్తామన్నరు. కేసీఆర్ ను ప్రజలు మరోసారి సీఎంగా కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. తమ అధినేత కేసీఆర్ ను సీఎంగా గెలిపించుకుంటామన్నారు.

అంతేకాదు శేరిలింగంపల్లిలో గులాబీ జెండా రెపరెపలాడబోతుందని, పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తున్నామని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బంపర్ మెజార్టీని సాధిస్తామని వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ





**కోటగిరి/ప్రజావాణి:**-నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు కోటగిరి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలతో పాటుగా కేజీబీవీఎస్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎత్తొండ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను అనంతరం కోటగిరిలోని ఎంపీపీఎస్ పాఠశాల లతో పాటుగా కేజీబీవీఎస్ పాఠశాలను సందర్శించి ప్రతి తరగతి గదిని పరిశీలించి, విద్యార్థుల హాజరు,విద్యా ప్రమాణాలను,మధ్యాహ్న భోజన వంటగది నిర్వాహకులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. కేజీబీవీఎస్ పాఠశాల గుట్ట ప్రాంతంలో ఉండడం చేత గుట్ట నుండి వచ్చే వర్షపు నీరు పాఠశాల కాంపౌండ్ వాల్ గుండా పాఠశాలలోకి ప్రవేశించి పాఠశాల,పాఠశాల విద్యార్థులకు సమస్యగా మారిందని. ఈ సమస్యను ప్రజా ప్రతినిధులు అధికారులు కాంట్రాక్టర్ల సమన్వయంతో వర్షపు నీటిని పాఠశాలలోకి రాకుండా మళ్లించాలని ఆదేశించారు. కేజీబీవీఎస్ లో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులు త్వరి తగతిన పూర్తి చేసి వాడుకులోకి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. కోటగిరి మండలంలో 24 పాఠశాలలు ఉన్నాయని ఇప్పటివరకు 12 పాఠశాలలను తనిఖీ చేశామని మిగతా పాఠశాలను నాలుగైదు రోజులలో తనికి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నిటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో విష్ణు,ఎంఈఓ శ్రీనివాస రావు, ఏఈపిఆర్ నవదీష్ గౌడ్,కోటగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్,ఎత్తొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయ భాస్కర్,ఎత్తొండ జడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపాల్ అలి వేలు,కేజీబీవీఎస్ ప్రిన్సిపాల్ సవితరాణి,తదితరులు ఉన్నారు.

# తెలంగాణ యాసంగి బియ్యం సేకరణ కోటా పెంచాలి: కేంద్ర మంత్రులను కోరిన ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి



**పటాన్చెరువు, జూలై 8 (ప్రజావాణి):** తెలంగాణలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరిగిన నేపథ్యంలో యాసంగి (రబీ) 2025--26 మార్కెటింగ్ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం సేకరించే బియ్యం కోటాను పెంచాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వానాకాలం, యాసంగి సీజన్లలో కలిపి దాదాపు 152 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి నమోదైందని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం కేవలం 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం (సుమారు 51.47 లక్షల మెట్రిక్ టన్నుల వరి) సేకరణకు మాత్రమే అనుమతించిందని, ఇది వాస్తవ దిగుబడికి ఏమాత్రం సరిపోదన్నారు. దీని కారణంగా నిల్వ స్థలాల కొరత, మిల్లింగ్ ఆలస్యం, రవాణా సమస్యలు, కార్మికుల ఇబ్బందులు ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక, నిర్వహణ భారం పడుతోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను ప్రశంసించిన అంజిరెడ్డి, అదే స్ఫూర్తితో తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎఫ్‌సీఐ ద్వారా సేకరించే బియ్యం లక్ష్యాన్ని తక్షణమే పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించి, తెలంగాణ రైతాంగానికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి వెల్లడించారు.

# నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించిన డిప్యూటీ కమిషనర్.



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి జూలై 8 బుధవారం :**నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ను డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని రికార్డులను పరిశీలించి, నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ రమేష్ పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# టెట్ సిలబస్‌లో హేతుబద్ధ మార్పులు చేయాలి

- విరామ సమయంలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ-హిందీ ఉపాధ్యాయుల వినతి



**రాయికల్; జులై 08 (ప్రజావాణి)**ప్రస్తుతం అమలులో ఉన్న టెట్ సిలబస్‌లో హేతుబద్ధమైన మార్పులు చేసి, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టుకే అధిక ప్రాధాన్యం కల్పించాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణ, శిక్షణలో ఉన్న హిందీ ఉపాధ్యాయులు బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. అలాగే టెట్ ఉత్తీర్ణత మార్కులను అన్ని వర్గాల ఉపాధ్యాయులకు 50 కి తగ్గించి, 2028 గడువుకు ముందే ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వీక్లీ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమైన జిల్లా స్థాయి హిందీ ఉపాధ్యాయుల మొదటి విడత మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో విరామ సమయంలో ఈ అంశంపై ఉపాధ్యాయులు చర్చించారు. ప్రస్తుతం తెలుగు, హిందీ ఉపాధ్యాయులకు నిర్వహించే టెట్‌లో 150 మార్కుల్లో కేవలం 30 మార్కులు మాత్రమే తెలుగు, హిందీ సబ్జెక్టుకు కేటాయించి, సంబంధం లేని సోషల్ స్టడీస్‌కు 60 మార్కులు కేటాయించడం పూర్తిగా అశాస్త్రీయమని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుడు బోధించే సబ్జెక్టు ఆధారంగానే టెట్ సిలబస్ రూపొందించాలని, సంబంధం లేని సబ్జెక్టులతో పరీక్ష నిర్వహించడం వల్ల అనుభవజ్ఞులైన ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల టెట్‌లో 90 మార్కులు (60 శాతం) సంబంధిత సబ్జెక్టుకు, మిగిలిన 60 మార్కులు విద్యాశాస్త్రం, సాధారణ బోధనా నైపుణ్యాలు వంటి అంశాలకు కేటాయించేలా సిలబస్‌ను సవరించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం అమలులో ఉన్న అధిక ఉత్తీర్ణత మార్కులు సీనియర్ ఉపాధ్యాయులకు భారంగా మారాయని, దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఇన్-సర్వీస్ టీచర్ల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అన్ని వర్గాల ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత మార్కులను 50 కి తగ్గించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏడాదికి రెండు టెట్ పరీక్షలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం స్వాగతించదగ్గదేనని, అయితే పరీక్షల సంఖ్య పెంచడం మాత్రమే సరిపోదని అన్నారు. సిలబస్‌లో హేతుబద్ధమైన మార్పులు చేసి, ఉత్తీర్ణత మార్కులను తగ్గించి, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దుచేయాలి వీలుకానట్లయితే ఆఫ్ లైన్ టెట్ నిర్వహించినప్పుడే వేలాది మంది ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు నిజమైన భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. 2028 గడువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని అవసరమైన జీవో జారీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో వంగపల్లి సంపత్ కుమార్, కస్తూరి శ్రీధర్, శ్రీనివాస్, గంగాధర్, కిషోర్, దండె రాజేందర్, శంకర్, రమేష్, గోవింద్ నాయక్, పరమేశ్వర్, గోవర్ధన్, నాగరాజు, శరత్ చంద్ర, యండి ఇక్బాల్, జయేందర్, శేఖర్, ప్రభాకర్, స్వప్న, సుజాత, సుల్తానా, సుజాత, లక్ష్మి, సరస్వతి, పద్మావతి, క్రిష్ణవేని, గీతారాణి, సరిత, శారద, హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు... రాకపోకలకు తీవ్ర అంతరాయం

- వీరాపూర్ దొమ్మటివాడలో ప్రజల అవస్థలు



**రాయికల్; జూలై 08 (ప్రజావాణి)**రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని దొమ్మటివాడ నుండి రేణుక ఎల్లమ్మ దేవాలయం మీదుగా రామాజీపేట గ్రామానికి వెళ్లే రోడ్డుపై వర్షపు నీరు నిలిచి గుంతలుగా ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చిన్నపాటి వర్షానికి కూడా రోడ్డుపై నీరు నిలవడంతో స్థానికులు, వాహనదారులు, పాదాచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని నడవలసిన పరిస్థితి నెలకొంది. వర్షపు నీరు పోవడానికి మురికి కాలువ లేకపోవడంతో రోడ్డుపైనే నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడమే కాకుండా, నిలిచిన నీటిలో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సమస్యను గురించి గ్రామపంచాయతీ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా రోడ్డు వద్దకు వచ్చి చూడడమే తప్ప మరమ్మతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజా ప్రతినిధులకు సమస్యలు గుర్తుకొస్తాయి కానీ, ఇప్పుడేమో పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు గుసగుసలాడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు రోడ్డుపై వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకుని, మురికి కాలువ నిర్మాణంతో పాటు సీసీ రోడ్డు ఏర్పాటు చేసి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు.. పరిశీలించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య





**షాబాద్// జూలై 08(ప్రజా వాణి):**షాబాద్ మండలంలోని సీతారాంపూర్‌లో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమ స్థలాన్ని ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఏసీపీ కిషన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చేపట్టిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలు, వేదిక ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటన ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఏసీపీ కిషన్ భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో సీతారాంపూర్ పరిసర ప్రాంతాల్లో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపిడిఓ అపర్ణ, ఎంఆర్ఓ అన్వర్,సి ఐ కాంతా రెడ్డి సర్పంచులు యాదిరెడ్డి, పావని చెన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# జగ్గాయపేట గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం

● 400 లీటర్ల గుడుంబా బెల్లం పానకం ధ్వంసం





**కొత్త పల్లి గోరి మండల రిపోర్టర్ జులై 08 ప్రజావాణి ):-** భూపాలపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఘనపూర్ (వీ) సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో ఈరోజు కొత్తపల్లి గోరి మండలంలోని జగ్గాయపేట గ్రామంలో విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ (Cordon & Search) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గోరీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ త్రిలోక్ నాథ్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను పరిశీలించడంతో పాటు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీలలో భాగంగా సుమారు 400 లీటర్ల గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్థులు మరియు వాహనదారులను ఉద్దేశించి సీఐ శ్రీ కరుణాకర్ రావు మాట్లాడుతూ, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అవగాహన కల్పించారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం, రవాణా లేదా విక్రయం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, OTPలు, బ్యాంకు వివరాలు, ATM PINలు, UPI PINలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

# ఎయిడ్స్ నివారణలో వికారాబాద్ జిల్లా కు జాతీయ గుర్తింపు..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జులై 08:** జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ(ఎన్ఏసిఓ) మార్గదర్శకాలను విజయవంతంగా అమలు చేసినందుకు వికారాబాద్ జిల్లాకు జాతీయ స్థాయి 'సాక్ష్యం సర్టిఫికెట్' లభించింది. దేశవ్యాప్తంగా ఉత్తమ పనితీరు కనబరిచిన 70 జిల్లాల జాబితాలో వికారాబాద్ చోటు దక్కించుకుంది. జిల్లాలో ఇప్పటివరకు 4,536 మంది హెచ్ఐవి బాధితులను గుర్తించి, వారికి యాంటీ రెట్రో వైరల్ థెరపీ ద్వారా ఉచిత చికిత్స అందిస్తున్నారు. 'టెస్ట్ అండ్ ట్రీట్' విధానంలో ముందస్తు నిర్ధారణ,నిరంతర కౌన్సిలింగ్, ఫాలో-అప్ సేవల ద్వారా ఈ ఘనత సాధ్యమైందని అధికారులు తెలిపారు. క్రమం తప్పకుండా ఏ ఆర్ టీ మందులు వాడడం వల్ల వైరల్ లోడ్ తగ్గి బాధితులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఇతరులకు వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని స్పష్టం చేశారు. ప్రజలు హెచ్ఐవిపై అపోహలు,వివక్ష వీడి సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఐసిటిసి కేంద్రాల్లో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి,వైద్యాధికారి సుధాకర్ లాల్ కోరారు.

# భారాస అధినేత కేసీఆర్ ను కలిసిన శేరిలింగంపల్లి ఉద్యమనాయకులు చిర్రా రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి: చందానగర్ ప్రజావాణి :** భారాస అధినేత కేసీఆర్ ను శేరిలింగంపల్లి ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. ఏఐజీ హాస్పిటల్ లో హిమాన్షును పరామర్శించిన అనంతరం తిరుగు పయనం అవుతున్న సందర్భంలో చిర్రా రవీందర్ యాదవ్ కేసీఆర్ ను ప్రత్యేకంగా కలిశారు. చిర్రా రవీందర్ యాదవ్ భుజం తట్టి కేసీఆర్ ప్రోత్సాహాన్ని అందించారు. యువకుడివి, మరింత దూసుకువెళ్లాలని సూచించారు. సరదాగా కొద్ది సేపు కేసీఆర్ ముచ్చటించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన సంక్షేమాన్ని ఎవరూ చెరపలేరని, వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీ సాధిస్తామన్నరు. కేసీఆర్ ను ప్రజలు మరోసారి సీఎంగా కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. తమ అధినేత కేసీఆర్ ను సీఎంగా గెలిపించుకుంటామన్నారు. అంతేకాదు..శేరిలింగంపల్లిలో గులాబీ జెండా రెపరెపలాడబోతుందని, పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తున్నామని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బంపర్ మెజార్టీని సాధిస్తామని వెల్లడించారు.

# ప్రవేశ పరీక్షల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినుల సత్తా

● ఉత్తమ ర్యాంకులతో మెరిసిన ప్రతిభావంతులు... ఇంజినీరింగ్ లోనూ సీట్లు సాధించిన విద్యార్థినులు



**మన ప్రజావాణి చౌడేపల్లి: జూలై 8** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రవేశ పరీక్షల్లో మరోసారి తమ ప్రతిభను చాటారు. ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ప్రవేశ పరీక్షతో పాటు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ప్రవేశ పరీక్షలో ఎం. కల్పన 163వ ర్యాంకు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే వి. లలిత 449వ ర్యాంకు, ఎస్. సమీరా 536వ ర్యాంకు, ఎం. స్వప్న 713వ ర్యాంకు, ఎం. ప్రసన్న 1419వ ర్యాంకు, ఎస్. రుక్సార్ 1458వ ర్యాంకు, సి. భానుశ్రీ 2213వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో వి. లలిత, ఎస్. సంధ్య, జి. తరుణ ఉత్తీర్ణత సాధించి ఇంజినీరింగ్ సీట్లు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ, అధ్యాపకుల సూచనలు, సలహాలను పాటిస్తూ సెలవులను సద్వినియోగం చేసుకుని లక్ష్యసాధన దిశగా కృషి చేసిన విద్యార్థినులు ఈ విజయాన్ని అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ ఫలితాలు వారి ఉన్నత విద్యాభ్యాసానికి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థినుల విజయానికి కళాశాల ఉపప్రిన్సిపాల్ అమర్నాథ్ రెడ్డి, అధ్యాపకులు రమణప్ప, సుదర్శన్, సోమశేఖర్, రాజన్న, విజయలక్ష్మి అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం ఎంతో దోహదపడిందని ప్రిన్సిపాల్ ప్రశంసించారు. ప్రభుత్వ కళాశాలలో ఉపాధ్యాయులు అంకితభావంతో బోధిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని విద్యార్థినుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సాధించిన ఈ ఫలితాలు మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

● జయంతి సందర్భంగా వైఎస్సార్ కు ఘన నివాళులు



**ప్రజావాణి శాయంపేట** దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయాంలో వైయస్సార్ ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి చారిత్రాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్ ది అని అన్నారు . ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మారపెల్లి రవీందర్,చల్లాచక్రపాణి,కృష్ణమూర్తి, డిటి రెడ్డి, కొమ్ముల సదానందం, మారపల్లి కటయ్య, లడే రాజ్ కుమార్, రామ్ రెడ్డి, మసికె కుమార్, రంగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు తప్పితే ఉద్యమం తప్పదు




**ప్రజావాణి,రాయపోలు, జూలై 8:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని పీఆర్టీయూ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర శర్మ స్పష్టం చేశారు.రాయపోలు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని హామీ ఇచ్చి, రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. 50 శాతం ఫిట్ మెంట్‌తో పీఆర్సీ ప్రకటించి, సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల వేతనాల నుంచి ప్రతి నెల ఆరోగ్య బీమా కోత విధిస్తున్నప్పటికీ ఆరోగ్య కార్డుల అమలుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేయలేదని అన్నారు. 2003కు ముందు నియమితులైన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే పీఆర్టీయూ ఆధ్వర్యంలో భారీ ఉద్యమ కార్యాచరణ చేపడతామని శశిధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాయపోలు మండల శాఖ అధ్యక్షుడు దుంబాల ఇంద్రసేనారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కనకారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్, సీనియర్ నాయకులు గుర్రం నాగరాజు, ఎం. నాగరాజు, బొల్లం సంపత్, భాను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



**ప్రజావాణి శాయంపేట :** మండలం పత్తిపాక గ్రామానికి చెందిన పద్మశాలీ కులస్తురాలు,పరపతి సంఘం సభ్యురాలు కందగట్ల కాంతమ్మ మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులకు పద్మశాలి పరపతి సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సాహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కందగట్ల పరమాత్మ కార్యవర్గ సభ్యులు బంక జోగయ్య,గుర్రం రమేష్,కందగట్ల ప్రవీణ్ కుమార్, శ్రీనాథ్ కుల సంఘం సభ్యులు కందగట్ల సూర్యనారాయణ,కందగట్ల హరికృష్ణ,వేణు,బూర జనార్ధన్,కందగట్ల నవీన్, రమేష్, శ్రీధర్,చందనల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో మహిళా సమైక్య భవనాలు,సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి









**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఆహమ్మద్ నగర్, గాజులపల్లి, దొమ్మాట, పోసానిపల్లి, ఉప్పరపల్లి, దౌల్తాబాద్, లో పర్యటించి మహిళ సమైక్య భవనాలకు అలాగే సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళ ఆర్థిక సామాజిక, సాధికారితకు మహిళా సమాఖ్య, భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. మహిళా సంఘాల సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు మరియు స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఈ భవనాలు ఉపయోగపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల అధ్యక్షులు జనగామ మల్లారెడ్డి, రాయపోల్ మండల అధ్యక్షులు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, కోమటిరెడ్డి పద్మారెడ్డి, దౌల్తాబాద్ సర్పంచ్ అనురాధ, తిరుమలాపూర్ సర్పంచ్ బండారు లాలు, మాచినపల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, గోవిందా పూర్ సర్పంచ్ దాసు,పోసంపల్లి సర్పంచ్ లక్ష్మణ్, మల్లేశం పల్లి సర్పంచ్ రైతన్న, శేరుపల్లి బందారం పెరుమాళ్ళ నర్సింలు, దౌల్తాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోర్రోళ్ల స్వామి, ఉపాధ్యక్షులు గొల్ల రాజేష్, ఏంసి డైరెక్టర్లు అన్నా రెడ్డి సంపత్ రెడ్డి, లతా కృష్ణ, పడాల మల్లేశం, సీనియర్ నాయకులు ఆది వేణుగోపాల్, డాకోల్ల ఆంజనేయులు, మహమ్మద్ షాదుల్లా, సోలిపేట ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# సిద్ధంశెట్టి సంగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** పాపన్నపేట మండలం పాత లింగయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ,చీకోడ్ పీఏసీఎస్ చైర్మన్ సిద్ధంశేట్టి.దత్తు తండ్రి. సిద్ధంశెట్టి.సంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి బుధవారం పాత లింగాయిపల్లి గ్రామానికి చేరుకుని సంగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వీరి వెంట పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పోలీస్ వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆర్కేల్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ దుర్గయ్య, పాపన్నపేట పిఏసిఎస్ చైర్మన్ మల్లేశం, రామతీర్థం సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, నవీన్ గౌడ్, నాయకులు వెంకటేశం సెట్,బాబా గౌడ్,కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మంత్రితో చేనేత సంఘ పాలకవర్గం మర్యాదపూర్వక భేటీ



**మన సమగ్ర ప్రజావాణి జులై 08 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జోగిపేట చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి నూతన పాలకవర్గ సభ్యులతో సమావేశమై పలు సూచనలు, సలహాలు అందించారు. చేనేత కార్మికులు, వారి కుటుంబాల అభ్యున్నతికి కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. సంఘంలో అందరికీ న్యాయం జరిగే విధంగా పాలన సాగించాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందని స్పష్టం చేశారు. కార్మికులందరితో త్వరలోనే సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవాలని, అందరి సలహాలు తీసుకున్న అనంతరం ముందడుగు వేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-44పై ఫ్లై ఓవర్లు నిర్మించాలి

- ఇంకెంత మంది చనిపోవాలి?
- ఐదు నెలల్లో 45 ప్రమాదాలు.. 35 మంది మృతి..
- ఆద్య హోటల్,దామర చెరువు బైపాస్‌ల వద్ద ప్రమాదాలపై ఆందోళన.
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** జాతీయ రహదారి-44పై రామాయంపేట సమీపంలోని ఆద్య హోటల్ జంక్షన్, దామర చెరువు బైపాస్ వద్ద ఫ్లైఓవర్లు లేకపోవడంతో వరుసగా ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఆమోదం తెలిపి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.బుధవారం రామాయంపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..జాతీయ రహదారిపై రోడ్డు దాటేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హైవేపై అధిక వేగంతో వాహనాలు ప్రయాణించడం, రోడ్డు ఎత్తుగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. "ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వాలు స్పందిస్తాయి" అంటూ ప్రశ్నించారు.గత ఐదు నెలల్లోనే ఈ ప్రాంతంలో సుమారు 45 రోడ్డు ప్రమాదాలు జరిగి 35 మంది మృతి చెందగా, వందలాది మంది గాయపడినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఆద్య హోటల్ జంక్షన్, దామర చెరువు బైపాస్ వద్ద వెంటనే సాంకేతిక సర్వే నిర్వహించి ఫ్లైఓవర్ లేదా బైపాస్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల ప్రాణాల కంటే ప్రభుత్వాలకు మరేదీ ముఖ్యమైనది కాదని, మరిన్ని ప్రాణనష్టాలు జరగకముందే శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రామాయంపేట బైపాస్ వద్ద వరుస ప్రమాదాలను నివారించేందుకు ఫ్లైఓవర్ నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.
ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే స్థానిక ప్రజలను కలుపుకొని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హైవే దిగ్బంధనం, ధర్నా వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్రావు, పీఎసీసీఎస్ చైర్మన్ చంద్రం,రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్లు కొక్కు. ప్రవీణ్ చౌదరి, చరిత, మాధవి రమేష్, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి, రేపు మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్,జుబేర్ అహ్మద్,మెదక్, హవెలిఘనపూర్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,నాయకులు ఎస్‌కే అహ్మద్ అసలుద్దీన్, అల్లాడి వెంకటి, వినయ్ సాగర్, ఉమా మహేశ్వర్, నవీన్,విద్యాకర్, శ్రీనివాస్, వంశీ,సాయి,మాయ మల్లేశం,సాదిక్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సుందిల్లలో సర్ అవగాహన కార్యక్రమం నిర్వహణ

- గ్రామపంచాయతీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం.
- ప్రతి ఒక్కరు ఓటరు నమోదు ప్రక్రియకు సహకరించాలని పిలుపు.
- రామగిరి తహసీల్దార్ సుమన్ దిశానిర్దేశం.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జులై 08** రామగిరి మండలంలోని సుందిల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ సర్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు బిఎల్ఓ,బిఎల్ఎ లతో పాటు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రామగిరి మండల తహసీల్దార్ సుమన్ హాజరై సర్ కార్యక్రమం ఉద్దేశ్యం,ఓటరు నమోదు, మార్పులు,తొలగింపులు, సవరణల ప్రక్రియపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సుమన్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు.అలాగే గ్రామస్థులు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు,బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.సమావేశంలో ఓటరు జాబితా సవరణలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసి,అవసరమైన పత్రాలు,దరఖాస్తు విధానంపై కూడా అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు,బీఎల్‌వోలు, బిఎల్ఎ లు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కారుణ్య లక్కీ స్కీమ్ పేరుతో భారీ ఎత్తున మోసము చేసిన తంగుడు శ్రీధర్

- బాధితులు పిర్యాదు మేరకు కాశీబుగ్గ పో లీస్ కేసు నమోదు చేసింది



**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస పరిసర ప్రాంతాల్లోనీ ఆశావహుల ఆశయాలు మేరకు లక్కీ స్కీమ్ పేరుతో భారీ ఆర్థిక మోసము జరిగింది. ఈ మేరకు బాదితులు ఇచ్చిన పిర్యాదు మేరకు కాశీబుగ్గ పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని కేసి నమోదు చేసిన దర్యాప్తు చేశారు .. స్కాంలో 200 మందికి పైగా బాధితులు ఉన్నారు ఈ కేసులో ప్రధాన నిందితుడు తంగుడు శ్రీధర్ అరెస్ట్, రిమాండ్.కారుణ్య లక్కీ స్కీమ్ పేరుతో ప్రజలను ఆకర్షించి భారీ మొత్తంలో నగదు వసూలు చేసి మోసానికి పాల్పడిన ప్రధాన నిందితుడు తంగుడు శ్రీధర్‌ను కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ ఆధ్వర్యములో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది.పోలీసుల కథనం ప్రకారం,కరుణ్య లక్కీ స్కీమ్‌లో చేరితే తక్కువ పెట్టుబడితో విలువైన బహుమతులు,నగదు రాబడులు,అధిక లాభాలు వస్తాయని నమ్మించి పలాస, కాశీబుగ్గతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది నుంచి దాదాపు రూ.80 లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ప్రారంభంలో కొందరికి బహుమతులు ఇచ్చి విశ్వాసం కల్పించిన నిందితుడు, అనంతరం డబ్బు సేకరించి బాధితులకు అందుబాటులో లేకుండా పోయాడని పోలీసులు తెలిపారు.దీంతో మోసపోయిన బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సేకరించిన ఆధారాల మేరకు ప్రధాన నిందితుడు తంగుడు శ్రీధర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్‌కు పంపింది.ఈ కేసులో మరిన్ని బాధితులు ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.మోసానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ దర్యాప్తును మరింత వేగవంతం చేసినట్లు తెలిపారు.ఇలాంటి లక్కీ స్కీమ్‌లు,అధిక లాభాల పేరుతో డబ్బులు వసూలు చేసే వ్యక్తులను నమ్మవద్దని,ఎవరైనా మోసపోయినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పాలాభిషేకం: ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి





**సూర్యాపేట జులై 08,ప్రజావాణి :** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం వాణిజ్య భవన్ సెంటర్ లో ఎవరు పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,లకు పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను తీర్చుకుంటూనే ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను వేగంగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. దాదాపు 68 లక్షల మంది రైతులకు రూ.7,500 కోట్లకు పైగా ఇప్పటికే జమ చేశారని, మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇంత భారీ మొత్తాన్ని తక్కువ సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేయడం దేశ చరిత్రలోనే అరుదైన ఘట్టమని పేర్కొన్నారు.
రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పండిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసిందని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.చివరగా, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలంతా మద్దతు ఇవ్వాలని పిలుపునిస్తూ, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున పాలాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి (వైయస్సార్) ది 77వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కోడి నాగరాజు, సైదులు, కొనతం రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, అబ్దుల్ రహీం, పోలగాని బాలు గౌడ్, బండారు వెంకన్న, పాలగాని కృష్ణ, గుణగంటి సతీష్, కోడి శివ, పట్టణ మాజీ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, నరేందర్ నాయుడు, చెంచాల నిఖిల్ నాయుడు, డిఆర్, తదితరులు పాల్గొన్నారు.

## భారత సాఫ్ట్‌బేస్‌బాల్ జట్టుకు ఎంపికైన పాగిడి సాయి కృష్ణకు ఘన సన్మానం



**సిర్పూర్ నియోజకవర్గం ప్రతినిధి, (నక్క సునీల్ కుమార్) జులై 08,** పెంచికల్‌పేట్: మండలం బొంబాయిగూడ గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు పాగిడి సాయి కృష్ణ భారత సాఫ్ట్‌బేస్‌బాల్ జట్టుకు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సాయి కృష్ణను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దండే విఠల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు ప్రతిభతో భారత జాతీయ జట్టులో స్థానం సంపాదించడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సాయి కృష్ణ అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి దేశానికి బంగారు పతకం సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత క్రీడలను కెరీర్‌గా ఎంచుకుని కష్టపడి సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు.

# ధర్మారం--గొండగూడ సీసీ రోడ్డులో అక్రమాల ఆరోపణలు

- AE, DEEలపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్
- అవసరమైతే బాధ్యులను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి



**ప్రజావాణి, జన్నారం:ఖానాపూర్ నియోజకవర్గం,** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం గ్రామంలో ధర్మారం నుంచి గొండగూడ వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డులో అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ప్రజాప్రతినిధి ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.సీసీ రోడ్డుకు ఇరువైపులా వేయాల్సిన మట్టి పనులు (షోల్డర్ పనులు) పూర్తికాకముందే పనులు పూర్తయినట్లు చూపించి బిల్లులు విడుదల చేశారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా మట్టి లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, నిబంధనల ప్రకారం పూర్తి చేయాల్సిన పనులను పూర్తి చేయకుండా రికార్డుల్లో పూర్తయినట్లు చూపించడం ద్వారా ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి అవకాశం ఏర్పడిందని, పనుల నాణ్యతపై కూడా అనుమానాలు ఉన్నాయని తెలిపారు.గతంలో కూడా ఈ సమస్యపై ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయంగా ధర్మారం గ్రామాన్ని సందర్శించి సీసీ రోడ్డును పరిశీలించాలని, క్వాలిటీ కంట్రోల్ అధికారులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.సీసీ రోడ్డు పనులకు సంబంధించిన రికార్డులు, కొలతల పుస్తకాలు, బిల్లులు పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. పనులు పూర్తికాకముందే బిల్లులు విడుదల చేసినట్లు తేలితే బాధ్యులైన AE, DEE మరియు సంబంధిత అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.విచారణలో అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేసి ప్రభుత్వ నిధుల రక్షణకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ఎస్సై జక్కుల పరమేశ్వర్



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని జోగంపల్లి గ్రామంలో సర్పంచ్ మారబోయిన ప్రభాకర్, గ్రామ పెద్ద కౌటం లక్ష్మీనారాయణ మరియు గ్రామ వార్డు సభ్యుల సహకారంతో రూ.25 వేల విలువైన నాలుగు సోలార్ సీసీ కెమెరాల కోసం ఎస్సై పరమేష్ సమక్షంలో సీసీ కెమెరాల డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు. ప్రతి గ్రామ పెద్దలు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని ఎస్సై కోరారు.

# శ్రీ శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి 12వ వార్షికోత్సవం కార్యక్రమం





**శేరిలింగంపల్లి చందానగర్ : జూలై 08:( ప్రజావాణి)** చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీ నగర్ కాలనీ లో సీనియర్ నాయకులు శ్రీ ఉరిటి వెంకట్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ కట్టమైసమ్మ అమ్మవారి దేవస్థానం 12వ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన గౌరవ పి ఏ సి చైర్మన్ శ్రీ అరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు వసుంధర, ఉరిటి వెంకట్రావు, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, వీరేశం గౌడ్, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ మం.రఘునాథ్ యాదవ్,నాయకులు మిరియాల రాఘవ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ మరియు భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మగ్దంపూర్‌లో ఘనంగా వైఎస్సార్ జయంతి



**ప్రజావాణి,నంగునూరు, జూలై 8:**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దంపూర్ గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, మగ్దంపూర్,రాంపూర్ మాజీ ఎంపీటీసీ, ఎనగందుల నితిన్, వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. వైఎస్సార్ పేదలు, రైతులు, విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచ్ ముక్కెర లింగం, రాంపూర్ సర్పంచ్ మైపాల్ రెడ్డి, నంగునూరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్, రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, అంశాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మగ్దంపూర్ గ్రామ ఉపాధ్యక్షుడు పరశురాములు, బాలయ్య, ఐలయ్య, సుక్క రెడ్డి, పంగ రాజశేఖర్ రెడ్డి, బంగారు నర్సింలు, ఆరేపల్లి సురేష్, బసవరాజు రాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల రవి, యాదగిరి, తిరుపతి, సుంకరి శేఖర్, బట్టరాజు నర్సింలు, బ్రహ్మం తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టేట్ ఫార్మసీ వైద్యఆరోగ్య ఉద్యోగులు సమస్యలు. పరిష్కారము చేయాలి.

- స్టేట్ ఆరోగ్య శాఖ కార్యదర్శికి వినతి పత్రము ఇచ్చిన స్టేట్ ఫార్మసీఆఫీసర్స్ అసోసియేషన్ సంఘము



**పలాస ప్రజావాణి ప్రతినిధి** రాష్ట్రము లో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఫార్మసీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ స్టేట్ ఆరోగ్యా శాఖ కార్డిదర్శి రోణంకి గోపాల కృష్ణ కు వినతి పత్రము స్టేట్ ఫార్మసి సంఘము విజయవాడలో వినతి పత్రము ఇచ్చారు.సమస్యలు పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించారని స్టేట్ ఫార్మసీ ఆఫీసర్స్ సంఘము తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనాలు గోపాల్ , కార్యదర్శి మహిధర్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు టీవీ చిన్నారావు, ఏపీ మెడికల్ హెల్త్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు-చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్




**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించిన చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్.చేగుంట పట్టణ లోని గాంధీ చౌరస్తా వద్ద మాజీ ముఖ్యమంత్రి,పేద ప్రజల నాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,లి వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి గారి చేసిన రైతులకు ఫ్రీ కరెంట్,ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్,ఉపాధి హామీ పథకం,రైతులకు రుణమాఫీ,విద్యార్థులకు ఫీరియాజ్మెంట్ ఇందిరమ్మ ఇళ్లు వంటి ఎన్నో ప్రయోజనాల పనులను గుర్తుకు చేసుకున్నారు.వారి ఆశయాలను ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో వేడుకలను ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్,పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ముజామిల్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, పట్టణ,వివిధ గ్రామ ఉపసర్పంచ్ లు రఫీ, చౌదరీ శ్రీనివాస్,డైరెక్టర్ కురుమ లక్ష్మి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువులకు ముద్దశర్మ వ్యాధి టీకాలు

- పశువైద్య శాఖ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ డ్రైవ్



**రాయికల్; జులై 08 (ప్రజావాణి)** రాయికల్ మండలం రాజనగర్ గ్రామంలోని తెల్లజాతి పశువులకు ముద్దశర్మ (లంపి స్కిన్) వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ భారతపు రాజేష్, రాయికల్ ప్రాథమిక పశు వైద్య కేంద్రం డాక్టర్ జి.అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 62 గోజాతి పశువులకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పుమడుగు గ్రామీణ పశువైద్య ఉపకేంద్రం పశువైద్య గణాంక సహాయకులు ఎం.డి.షకీల్ ఖాన్,ఇటిక్యాల పశువైద్య గణాంక సహాయకులు ఎం.డి.అజమ్ ఖాన్, పశువైద్య సిబ్బంది ప్రేమ్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో నూతన గ్రంథాలయ భవనం ప్రారంభం



**సిర్పూర్ నియోజకవర్గం ప్రతినిధి, (నక్క సునీల్ కుమార్) జులై 08, :** కాగజ్‌నగర్ మున్సిపాలిటీలోని కాపువాడలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ఎంపీ గోడం నగేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, స్థానిక కౌన్సిలర్ ఎమ్మాజీ శారద సంతోష్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రంథాలయాలు సమాజ వికాసానికి, విజ్ఞాన విస్తరణకు కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు, యువతలో పఠనాసక్తిని పెంపొందించేందుకు ఈ గ్రంథాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల హద్దులు బేఖాతార్

- అధికారులు నిర్ణయించిన అద్దులు దాటి వరి నాట్లు
- చెరువు కట్ట నుండి 15 మీటర్ల తర్వాత సాగుచేయాలి
- గ్రామస్తుల, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల మాట పట్టించుకొని వ్యక్తులు
- హద్దులు దాటి పొలం నాటు వేసిన వ్యక్తులపై చట్టరీత్యా చెర్యలు చేపట్టాలి



**వీర్నపల్లి జూలై 8 ప్రజావాణి:**రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామం కెలత్ తండా ప్రాంతంలో ఉన్న హన్మయ్య చెరువు కట్టను అనుకొని రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి కట్టను అద్దుగా చేసి పంటపొలాలు చేస్తున్నారు ఇట్టి విషయమై గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చి చెరువు కట్ట కబ్జాకు గురివుతుందని మండల ఎమ్మార్వో, ఇరిగేషన్ అధికారులకు తెలియజేయ డంతో అధికారులు గ్రామస్తుల సమక్షంలో చెరువు కట్ట నుండి 15 మీటర్ల వరకు హద్దులు ఏర్పాటు చేసి కానీలు పాతడం జరిగింది.గ్రామస్తుల సమక్షంలో అధికారులు నిర్ణయించిన అద్దులు దాటి భూమి చదును చేసి వరి నాటు వేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు

# జూలై 10న విద్యాసంస్థల బంద్ ను

- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి జయప్రదం చేయాలి

**మేడిపల్లి జూలై 08 ( మన ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు,స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు,ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని.వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జూలై 10వ తేదీన కెజీ నుండి పిజి వరకు విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,ప్రజలు, తల్లిదండ్రులు, మేధావులు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బోడుప్పల్ సర్కిల్ ఉప్పల్ డిపోలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండీ



అన్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని, విద్యార్థుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాతంత్ర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహించనున్నట్లు.ఈ బంద్‌కు జిల్లాలోని విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు,ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని,హాస్టళ్లలో నాణ్యమైన భోజనం ,తాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలని,ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని,మహిళా విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని,విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్క రించాలని,జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) అమలును నిలిపివేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఈ బంద్ ద్వారా డిమాండ్ చేస్తున్నాము. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత. కానీ ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోంది.విద్యను కాపాడుకోవడం,ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం,విద్యార్థుల హక్కులను సాధించు కోవడం కోసం జూలై 10న జరిగే విద్యా సంస్థల బంద్‌ను జిల్లావ్యాప్తంగా విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ విజ్ఞప్తి చేస్తోంది. అనంతరం బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ , జిల్లా నాయకులు కృష్ణ , మహేష్, శ్రీకాంత్,వంశీ,అభి, వినయ్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు...!

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం (మత్కేపల్లి క్రాస్ రోడ్) వద్ద జూలై 9న నిర్వహించే రైతు మేళా కు సర్వం సిద్ధం చేశామని, స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్ధతుల ప్రదర్శనలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరాయన్నారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్, రైతు మేళా స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల మార్గాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, విద్యుత్, సమాచార కేంద్రాలు తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి అంశం సమయానికి పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రైతులకు విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఒకే వేదికపై పరిచయం చేయాలనే లక్ష్యంతో రైతు మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.రైతులు కేవలం ప్రదర్శనలు మాత్రమే కాకుండా ఆధునిక వ్యవసాయ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పిస్తున్నామని, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులు, నీటి పొదుపు సాంకేతికత,పంటల వైవిధ్యీకరణ, విలువ ఆధారిత వ్యవసాయంపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.వ్యవసాయ



శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులతో ప్రత్యక్షంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాతో పాటు పరిసర రైతులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో రైతు మేళాకు హాజరై కొత్త సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రైతుల ఆదాయం పెంచే ఆధునిక వ్యవసాయ విధానాలను తెలుసుకునేందుకు ఈ మేళా చక్కని అవకాశమని చెప్పారు.రైతు మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు,మరుగుదొడ్లు,భోజన వసతులు,వైద్య శిబిరాలు,సహాయ కేంద్రాలు,విశాలమైన పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు.జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాదిగా రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాలు, అత్యవసర సేవలు, వైద్య బృందాలు, అగ్నిమాపక ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేసేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు.అనంతరం ముఖ్యమంత్రి సభకు





వచ్చే వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ట్రాఫిక్ రూట్ మ్యాప్‌లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఏర్పాటును నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యానవన, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ కంపెనీ కాలుష్యంపై బేజ్జంకిలో ఆందోళన..

- తోటపల్లి రిజర్వాయర్‌ను కాపాడాలని ప్రజల విజ్ఞప్తి

**బెజ్జంకి, జూలై 8 (ప్రజావాణి)**సిద్దిపేట బెజ్జంకి మండల పరిధిలోని దాచారం మీదుగా ఇథనాల్ కంపెనీ వ్యర్థ జలాలు తోటపల్లి రిజర్వాయర్‌లో కలుస్తున్నాయనే ఆరోపణల నేపథ్యంలో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యర్థ జలాల వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, పచ్చని గ్రామాల పర్యావరణం ప్రమాదంలో పడుతోందని వారు పేర్కొంటున్నారు. కంపెనీ కాలుష్యం కారణంగా గ్రామాల్లో నివసించడం కష్టంగా మారుతోందని, శ్వాసకోశ (ఊపిరితిత్తుల) సంబంధిత ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



పెద్దలకే శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటే, చిన్నపిల్లలు, భవిష్యత్ తరాల ఆరోగ్యం ఎలా ఉంటుందనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితిని పరిశీలించాలని,కాలుష్యాన్ని పూర్తిగా నివారించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాలు కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.బెజ్జంకి మండలంలోని గ్రామాల పర్యావరణాన్ని,భూగర్భ జలాలను,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, స్వచ్ఛమైన బేజ్జంకి మండలాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలు పేర్కొన్నారు.

# వర్షాకాలంలో విద్యార్థుల భోజనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ---- ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్





**ఆర్మూర్ టౌన్ జూలై 08( మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ పట్టణంలోని బాయ్స్ హైస్కూల్‌ను మున్సిపల్ కమిషనర్ బుధవారం సందర్శించి, పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని వంట సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాలలోని సమస్యలపై ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్యని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పూర్ణమౌళి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా జోగిపేట కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఘన నివాళులు





**మన సమగ్ర ప్రజావాణి జులై 08 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా అందోల్ నియోజకవర్గ జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ ప్రజాసంక్షేమ పాలన, రైతులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) కో ఆప్షన్ మెంబర్ ప్రవీణ్, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు,ఆత్మ కమిటీ డైరెక్టర్ యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# దుబ్బాక పద్మశాలి సంఘం నూతన పాలకవర్గానికి లచ్చపేట పద్మశాలి కుల బాంధవుల ఘన సన్మానం

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక మున్సిపాలిటీ లచ్చపేట వార్డులోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో నిర్వహించిన దుబ్బాక పద్మశాలి సంఘానికి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పాలకవర్గ సభ్యులను లచ్చపేట పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అంకం మధు, ఉపాధ్యక్షులుగా గాజుల భాస్కర్,కార్యదర్శిగా బోడ చంద్రమోహన్,కోశాధికారిగా కారంపూరి గురుచరణ్ అలాగే డైరెక్టర్లుగా ఎన్నికైన చెలిమెల్ల రాజేశం,సిరిగాద నర్సింలు,మెతుకు కవిత తదితరులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు మార్కండేయ స్వామి ఫోటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లచ్చపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు, 10వ వార్డు కౌన్సిలర్ శ్రీ బడుగు రాజు గారు మాట్లాడుతూ నూతన పాలకవర్గం సమాజ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసి పద్మశాలి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో



11వ వార్డు కౌన్సిలర్ శ్రీ నందాల శ్రీకాంత్ గారు పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సమాజ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో లచ్చపేట పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా అభినందించారు. సన్మాన కార్యక్రమం నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లచ్చపేట పద్మశాలి కుల బాంధవులు పూజ బాలరాజ్,,టి నవీన్ కుమార్, బి గణేష్ ఎన్ వినయ్, బి శ్రీరాములు,వి, పురుషోత్తం, కారంపూరి మోహన్ , కూరపాటి నాని , తడక దుబ్బయ్య, ఎం నారాయణ ,ఏ భాస్కర్, ఏ నారాయణ ,బల్ల రవికుమార్ ,ఏ బాలరాజ్ ఎం రాజయ్య బడుగు నగేష్ ,టి సురేష్ ,ఏ బాల కిష్టయ్య, డి నరేష్ ,టి గౌరీనాదం ఎం లచ్చయ్య, బల్ల భాస్కర్, బి రత్నాకర్ ,మచ్చ గణేశం బోడ అరుణ్ , బల్ల బాలరాజ్, కూరపాటి బాబు ,నక్క బాలరాజు ,కొండశంకర్ ,బల భగవాన్ ,ఎస్ రాజు , పాశికంటి బాల్ లింగం, మచ్చ నారాయణ ఎన్ మహేష్ ,కొండ కిషన్ ,బల్ల గోపి ,టి ప్రభాకర్ ,వంగ భామ మచ్చ బాల్రాజ్, జక్కమధు ,ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- తుంబూరు దయాకర్ రెడ్డి
- మంత్రి పొంగులేటి సిఫారసుతో 75 మందికి చెక్కుల పంపిణీ
- రూ.27 లక్షల ఆర్థిక సాయం అందజేత



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 27 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లబ్ధిదారులకు ఈ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని, మంత్రి పొంగులేటి చొరవతో ఉమ్మడి జిల్లాలోని ఎందరో నిరుపేదలకు వైద్య, ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆదర్శ ప్రాయం గా సర్పంచ్ దంపతులు నిర్ణయం

- కుమారుడిని ప్రభుత్వ బడిలో చేర్పించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన నారాయణపురం సర్పంచ్ దంపతులు

**అశ్వారావుపేట,ప్రజావాణి న్యూస్ జులై 08:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం, నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి మడకం కుమారి ఆంధ్రయ్య దంపతులు తమ కుమారుడిని నారాయణపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. బుధవారం (08-07-2026) సర్పంచ్ స్వయంగా పాఠశాలకు విచ్చేసి తన కుమారుడి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ఎక్కువగా ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్న ఈ రోజుల్లో, సర్పంచ్ తన



కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అభినందనీయం. ఇది గ్రామంలోని ఇతర తల్లిదండ్రులకు స్ఫూర్తినిచ్చే నిర్ణయం" అని అన్నారు. అడ్మిషన్ అనంతరం సర్పంచ్ దంపతులు పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేసి, ఆహార నాణ్యతను స్వయంగా రుచి చూశారు. మెనూ ప్రకారం వంటకాలు అందిస్తున్నారా, పిల్లలకు సరిపడా భోజనం వడ్డిస్తున్నారా అనే విషయాలను వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీమతి మడకం కుమారి ఆంధ్రయ్య మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం కూడా అందుతోంది. నా కుమారుడు ఇక్కడ చదివితే పాఠశాలలో ఉన్న లోటుపాట్లు నాకు ప్రత్యక్షంగా తెలుస్తాయి. నాయకురాలిగా మాత్రమే కాకుండా ఒక తల్లిగా వాటిని సరిదిద్దే బాధ్యత నాపై ఉంటుంది. ప్రభుత్వ బడి పేదోడి బడి కాదు... అందరి బడి. తల్లిదండ్రులందరూ ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి తమ పిల్లలను చేర్పించాలని కోరుతున్నాను" అని పిలుపునిచ్చారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేందుకు ఇది మంచి సందేశమని అభిప్రాయపడ్డారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పరిశీలించిన బొడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్ కుమార్

**మేడిపల్లి జూలై 08 ( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బొడుప్పల్ డివిజన్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బొడుప్పల్ డివిజన్ 11 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్‌లోని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి,స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలు, అభ్యంతరాలను తెలుసుకున్నారు. ప్రతి అర్హులైన పౌరుని పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలని,ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత బృందాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎ రాపోలు నాగేందర్, అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఊరటి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్,అనిల్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాహుల్, అంబేద్కర్ నగర్ ఫేజ్--3 ప్రధాన కార్యదర్శి సత్యం చారి,స్వామి,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.





# వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయసాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి: అందె సురేష్

**చిగురుమామిడి, జూలై 8:** చిగురుమామిడి మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందె సురేష్ మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, కార్మికుల సంక్షేమాన్ని తన పాలనలో అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకున్న మహానేత అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో



భాగస్వామిగా నిలిచి, సంక్షేమ పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చిన నాయకుడిగా వైఎస్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ముఖ్య అతిథి కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువై పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన విస్తరించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి సి సి కార్యదర్శి,సర్పంచ్ లు ,గ్రామ అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# చింతకుంటలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ నమోదు కార్యక్రమం విజయవంతం



**సిర్పూర్ నియోజకవర్గం ప్రజావాణి ప్రతినిది, (నక్క సునీల్ కుమార్) జులై 08** సిర్పూర్(టి): మండలం చింతకుంట గ్రామ పంచాయతీలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమాన్ని సర్పంచ్ అజ్మీర చత్రునాయక్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు, నిరక్షరాస్యులు, దివ్యాంగులు తదితరులకు అవసరమైన సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించగా, వందలాది మంది ఓటర్లు తమ వివరాలను నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీర చత్రునాయక్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను 100 శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షాలిని, బీఎల్‌వో అనురాధ, ఉపసర్పంచ్ మోహన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణమాచారి, గ్రామస్థులు భూక్యా విగ్నేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పోలీస్ విధి నిర్వహణ పోటీలు శాస్త్రీయ దర్యాప్తులో ప్రతిభ చాటిన సిబ్బంది

**ప్రజా వాణి,?వికారాబాద్ జూలై 08:** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో నిర్వహిసు ్న జిల్లా పోలీస్ విధి నిర్వహణ పోటీలు(డ్యూటీ మీట్)రెండవ రోజు విజయవంతంగా సాగాయి. ఈ పోటీలను పరిశీలించిన ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ,పోలీస్ సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచడానికి,నేరాల ఛేదనను మరింత సమర్థవంతంగా చేయడానికి ఇటువంటి వృత్తిపరమైన పోటీలు ఎంతగానో ఉపయోగపడత ాయని,ప్రతి అధికారి ఆధునిక ఫోరెన్సిక్ సాంకేతికత,క్రైమ్ సీన్ నిర్వహణ, సాక్ష్యాధారాల సంరక్షణలో ప్రావీణ్యం సంపాదించాలని సూచిం చారు. ఇందులో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు,ఎస్ఐలు, ఏఎస్ఐలు,హెడ్‌కానిస్టేబుళ్లు,కానిస్టేబుళ్లపాల్గొని క్రైమ్



ఇన్వెస్టిగేషన్‌డ క్రిమినల్ లాస్ రాత పరీక్ష, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎగ్జిబిట్స్,ఫింగర్ ప్రింట్స్ సైన్స్,క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ,



వీడియోగ్రఫీ వంటి శాస్త్రీయ దర్యాప్తు విభాగాల పోటీల్లో తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య,జిల్లాలోని సిఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ జులై 08:** అశ్వారావుపేట నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బూరుగుపల్లి పద్మశ్రీ, బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సున్నం లక్ష్మి, దమ్మపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చల పార్వతి, ములకలపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుర్రం జయసుధ, మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, గండుగులపల్లి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## చిత్తూరులో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు.



**చిత్తూరు జూలై 8 ప్రజావాణి :** చిత్తూరు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నందు దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులుఏవాసు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రువుని కూడా ప్రేమించే తత్వం వైయస్సార్ ది, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా, దేశానికి ఆదర్శంగా నిలిచారని, విద్య వైద్యం ఉపాధి వంటి అన్ని రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారని, ఇప్పటికీ వైఎస్ఆర్ తలవని ఇల్లు ఈ తెలుగు రాష్ట్రాల్లో లేవని తెలిపారు. అలాగే వైయస్సార్ వారసునిగా సంక్షేమం అభివృద్ధిలో వైయస్ జగన్ నాలుగడుగులు ముందుకేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ భారతిమధు కుమార్, శాంతిపురం జడ్పిటిసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బెక్కల్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ



**ప్రజావాణి,మద్దూరు,జూలై 8:** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం బెక్కల్ గ్రామానికి చెందిన గుండె కర్ణాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లగొప్పుల రాములుపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఎస్సై అసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. గుండె కర్ణాకర్ ప్రస్తుతం తన భార్యతో కలిసి అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ నివసిస్తున్నారు. వీరి స్వగ్రామం బెక్కల్. గ్రామ శివారులోని సర్వే నంబర్ 313లో ఒక ఎకరం, సర్వే నంబర్ 316లో నాలుగు ఎకరాల భూమిని తన భార్య పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అయితే సర్వే నంబర్ 313లోని ఒక ఎకరం భూమిని బెక్కల్ సర్పంచ్ భర్త నల్లగొప్పుల రాములు అక్రమంగా కబ్జా చేశారని గుండె కర్ణాకర్ ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నంబర్ 142/2026గా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా విచారణ అధికారి హుస్నాబాద్ ఏసీపీ సదానందం బుధవారం ఉదయం బెక్కల్ గ్రామానికి చేరుకుని సాక్షులను విచారించి, వారి వాంగ్మూలాలను నమోదు చేశారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# క్రిస్టియన్ పాస్టర్ల నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహణ.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజు మంథని డివిజన్ పాస్టర్ల సమావేశం పాలకుర్తి మండలం జీడి నగర్ పాస్టర్ సామ్యేల్ గారి చర్చిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్స్ డివిజన్ అధ్యక్షునిగా పాస్టర్ జనగామ శ్రీనివాస్ పాల్ ను ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా జకర్యాను సెక్రటరీగా జోసెఫ్ గారిని జాయింట్ సెక్రటరీగా పాస్టర్ జాన్ వెస్లీని ట్రెజరర్ గా అరుణ్ కుమార్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు దైవజనులు పాల్గొన్నారు

## 15 ఏళ్లుగా ఇందిరమ్మ ఇంటి కోసం

# ఎదురు చూపులు

### ప్రభుత్వాలు మారినా... దళిత కుటుంబం దుస్థితి మాత్రం మారలేదు!


కిరాయి ఉంటున్న ఇల్లు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
గత 15 సంవత్సరాలుగా సొంత ఇంటి కలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఓ దళిత కుటుంబానికి ఇప్పటికీ న్యాయం జరగకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వాలు మారినా, పథకాల పేర్లు మారినా ఆ కుటుంబం జీవితం మాత్రం మారకపోవడం బాధాకరం.

రాజన్న సిరిసిల్ల జిల్లా, మల్లాపూర్ మండలం, తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన తాటిపెల్లి సుమలత (34), కృష్ణ దంపతులు ఇందిరమ్మ ఇల్లు కోసం దాదాపు పదిహేనేళ్ల క్రితమే దరఖాస్తు చేసుకున్నారు. అప్పటి నుంచి గ్రామపంచాయతీ, మండల కార్యాలయం, జిల్లా కార్యాలయం అంటూ తిరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఇంటి మంజూరు విషయంలో ఎలాంటి పురోగతి కనిపించలేదు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణమా?**
కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి సారి కార్యాలయాలకు వెళ్లినప్పుడు అధికారులు "ఫైల్ మరో శాఖలో ఉంది", "అధికారి మారారు", "లిస్టులో పేరు లేదు", "తర్వాత చూస్తాం" అంటూ ఒకరి మీద ఒకరు బాధ్యత నెట్టేస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిరిగిన గుడిసెలోనే జీవనం**
సుమలత, కృష్ణ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. 15 సంవత్సరాల కుమార్తె, 13 సంవత్సరాల కుమారుడు ఉన్న ఈ కుటుంబం ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న గుడిసెలోనే నివసిస్తోంది. వర్షాకాలంలో ఇంట్లోకి నీరు కారుతుండగా, వేసవిలో ఎండ తీవ్రతను ఎదుర్కొంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారు.

**ఎన్నికల హామీలు... ఆచరణలో మాత్రం శూన్యం**
ప్రతి ఎన్నికల సమయంలో నాయకులు వచ్చి ఇంటి మంజూరుకు హామీలు ఇచ్చినా, ఎన్నికలు పూర్తయిన తరువాత ఈ కుటుంబాన్ని ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రభుత్వ పథకాల అసలు లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

**కోట్ బాక్స్**
"ఇల్లు అనేది కేవలం గోడలు కాదు... ఒక కుటుంబ గౌరవం. పదిహేనేళ్లుగా ఒక దళిత కుటుంబం ఇంటి కోసం ఎదురు చూడటం ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యానికి నిదర్శనం." --- స్థానికులు, ప్రజాసంఘాల ప్రతినిధులు

**ప్రజాసంఘాల డిమాండ్**
ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత హౌసింగ్ శాఖ అధికారులు స్పందించి తాటిపెల్లి సుమలత, కృష్ణ కుటుంబానికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని ప్రజాసంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

"ప్రభుత్వ పథకాలు నిజంగా పేదల కోసమేనా? లేక కేవలం కాగితాలకే పరిమితమా?" అనే ప్రశ్నకు ఈ కుటుంబం పరిస్థితి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది.

## నత్తనడకన సాగుతున్న "సర్" జనాభా గణన ప్రక్రియ



- ఓటర్లందరికీ అందని "సర్" ఫారాలు
- "సర్" ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వరా
- గడువులోగా లక్ష్యాన్ని చేరడం అసాధ్యమే.

**తొర్రూరు, :**
రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన ప్రక్రియలో భాగంగా ఓటర్లకు ఇస్తున్న "సర్" ఫారాలు ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా అధిక శాతం ఓటర్లకు అందలేదని, క్షేత్ర స్థాయిలో ఎక్కడికి వెళ్ళినా "సర్" ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వరా అని ప్రజలం దరూ అడుగుతున్నారని, ఈ ప్రక్రియ నత్తకు నడక నేర్పినట్లుగా ఉందని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని పలు వార్డులు, గ్రామాల్లో ఇట్టి విషయ పరిశీలన కోసం ప్రాథమికంగా మూడు రోజులు పర్యటించిన దొనికెన తాను సేకరించిన సమాచారాన్ని బుధవారం నాడు మండల పరిషత్ మీటింగ్ హాలులో జరుగుతున్న "సర్" సమీక్షా సమావేశంలో విజ్ఞాపన పత్రంగా స్థానిక ఎమ్మార్వోకు అందించిన అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయబడి, సంబంధిత ఓటర్ల చేత సక్రమంగా నింపబడి, బీఎల్వోల చేత సేకరింపబడి, స్కాన్ ద్వారా నమోదు చేయడానికి గడువు ఈ నెల 24 చివరి తేదీ ఉండడం వల్ల, ఇందుకు ఇంకా రెండు వారాలే మిగిలి ఉన్నాయని, ఇప్పటికే రెండు వారాలు గడిచినా కనీసం 50 శాతం కూడా పూర్తి కాని ఫారాల పంపిణీతో ఈ కార్యక్రమం ఎంతవరకు విజయవంతం అవుతుందని, "సర్" సమస్యల పరిష్కారా నికి వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకొనుటకు సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని లేదంటే గడువును పెంచే అవకాశాన్ని పరిశీలించాలనిదొనికెనకోరారు.

## ప్రధాన వైద్యశాలకు చికిత్స అవసరం

- సమస్యలకు నిలయం
- ఆసుపత్రికి డాక్టర్ల కొరత
- మందుల సప్లై చేయక రోగులు ఇబ్బందులు
- రక్త పరీక్షలు సరిగ్గా చేయక ప్రజల ఆవేదన
- సిపిఎం సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి

**సమస్యల తీరును వివరించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**





**భద్రాద్రి కొత్తగూడెం :**
పేరుకే సర్కార్ దవాఖాన నిలిచిందని అనేక సమస్యలు ఆసుపత్రిలో నెలకొని ఉన్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఇటీవల సిపిఎం బృందం సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఉన్న సమస్యలు కుప్పలు తెప్పలుగా వెలుగులోకి వచ్చాయని బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలియజేశారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గుండె కిడ్నీ నరాల సంబంధించిన డాక్టర్లు లేరని అసలు ఆ విభాగమే హాస్పిటల్ లో పనిచేయడం లేదని ఆయన అన్నారు. దీని వలన గుండె కిడ్నీ నరాలకు సంబంధించిన సమస్య వస్తే ప్రజలు ఖమ్మం గాని హైదరాబాదు లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల నుండి హాస్పిటల్ కి సిరంజీల సప్లై లేదని దీనివలన ప్రైవేటు మెడికల్ షాప్ లను ఆశ్రయించి డబ్బులతో మెడిసిన్ సిరంజీలు కొనుగోలు చేయాల్సి వస్తుందని అన్నారు. తాము సర్వే చేసిన రోజున సిరంజీలు లేవని రక్త పరీక్షలు కూడా చేయకుండా రోగులను వెనక్కి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని 173 డాక్టర్ పోస్టులకు గాను కేవలం 40 మంది మాత్రమే ఉన్నారని వీరిలో 15 మంది తాత్కాలిక డాక్టర్లు మాత్రమే ఉన్నారని తెలిపారు. జిల్లా కేంద్రం హాస్పిటల్ లో డాక్టర్ల కొరత ఈ విధంగా ఉంటే ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్యం ఎలా అందుతుందని ఆయన ప్రశ్నించారు. అంబులెన్సు ఐదు అవసరం కాగా కేవలం రెండు అంబులెన్స్ మాత్రమే పనిచేస్తున్నాయని దీనివలన అత్యవసర పరిస్థితుల్లో రోగులు హాస్పిటల్ కి రావాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్పిటల్లో మంచినీటి సౌకర్యం సక్రమంగా లేదని హాస్పిటల్ విస్తరించిన తర్వాత హాస్పిటల్ డ్రైనేజీ వాటర్ బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు ఏర్పడి మురుగునీరు నిల్వ ఉండి హాస్పిటల్ చుట్టుపక్కల రోడ్లమీదకు వస్తున్నాయని దీనివలన హాస్పిటల్ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చర్మ వ్యాధులు కంటి వైద్యానికి సంబంధించి ఒక చిన్న రూమ్ లో ఓపి ఏర్పాటు చేశారని దీని వలన పేషెంట్లు అలాగే డాక్టర్ కూడా ఇబ్బంది పడుతున్నారని ఇది తమ దృష్టికి వచ్చినట్లు తెలియజేశారు. రోజుకు సుమారు ఆరు వందల మంది ప్రజలు హాస్పిటల్ కి వస్తుండగా నడవడం చేతకాని వారిని స్ట్రెచ్చర్ మీద తీసుకెళ్లాలంటే అంత పెద్ద హాస్పిటల్ లో కేవలం మూడు స్ట్రెచ్చర్స్ మాత్రమే ఉన్నాయని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన రక్త పరీక్షలు సిటీ స్కానింగ్ వంటి పరీక్షలు చేయడానికి డాక్టర్ల కొరత ఏర్పడిందని దీనివలన సౌకర్యాలు ఉన్న వాటిను ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నిర్మించే హాస్పిటల్ నిర్మాణం నత్తనడకన నడుస్తుందని తెలిపారు. తక్షణమే నూతన భవన నిర్మాణాన్ని పూర్తిచేసి మెడికల్ కాలేజీ కనుబంధంగా నూతన జిల్లా కేంద్ర ఆసుపత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తక్షణమే హాస్పిటల్ సమస్యలు పరిష్కారానికి నిధులు కేటాయించి మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఏజెన్సీ వైద్య రంగాన్ని పట్టించుకోని జిల్లా మంత్రులు జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లా కేంద్ర ఆసుపత్రిని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య విమర్శించారు. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్లు హాస్పిటల్ సందర్శించుతున్నారు తప్ప సమస్యకు పరిష్కారం చూపట్లేదని ఆయన ఆరోపించారు. వైద్య విధాన పరిషత్ నుండి డిఎంఈ పరిధిలోకి వచ్చినప్పటికీ పేరు మార్పే తప్ప సౌకర్యాలలో అభివృద్ధి మాత్రం కనబడడం లేదని విమర్శించారు. వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడడానికి సరైన వైద్య సదుపాయం అందించాలని మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ లిక్కీ బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ కార్య దర్శివర్గ సభ్యులు నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యరాలు అన్నవరపు ఇందిరా నాయ కులు బాలకృష్ణ రాములు రఘు, నాగమణి రేణుక సలీం తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ కార్యకలాపాలపై అవగాహన



**భద్రాద్రి కొత్తగూడెం :**
సింగరేణి సంస్థ విజిలెన్స్ విభాగం కోల్ ఇండియాలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ ల పనితీరుపై అవగాహన కల్పించటానికి సింగరేణి సంస్థ, కోల్ ఇండియా లిమిటెడ్ సంయుక్తముగా సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్, అధ్యక్షతన బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి విజిలెన్స్ సిబ్బంది తో కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాటిచే పరస్పర అవగాహన కార్యక్రమం జరిగింది. ముందుగా సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం ఏరియాల వారీగా ఉన్న ఉపరితల భూగర్భ గనుల గురించి ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి రవాణా టర్నోవర్ సంస్థ వృద్ధి రేటును బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. అనంతరం సింగరేణి సంస్థలో వివిధ అంశాలపై విజిలెన్స్ విభాగం నిర్వహించే విధి విధానాల గురించి వివరించారు. తదుపరి కోల్ ఇండియా లిమిటెడ్ లో అవలంబించే విధి విధానాలపై కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాటిచే సంస్థలో పనిచేసే విజిలెన్స్ అధికారులకు ఉద్యోగులకు పరస్పర అవగాహనా కల్పించారు. సింగరేణి సంస్థలో విజిలెన్స్ విభాగం నిర్వహించే కొన్ని ప్రాముఖ్యమైన విషయాలను ప్రశంసిస్తూ అట్టి విషయాలను కోల్ ఇండియాలో అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతే కాకుండా కోల్ ఇండియా అనుబంధ సంస్థలలో విజిలెన్స్ విభాగాలు చేపట్టిన ముఖ్యమైన కార్యకలాపాలను సింగరేణి సంస్థలో అమలుపచటం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమములో కోల్ ఇండియా జిఎం(విజిలెన్స్) ఎన్.ఆర్.శ్రీవాస్తవ, జిఎం అండ్ టిఎస్ టు సివిఓ సిఐఎల్ అవినాష్ మదన్వాడ్, సింగరేణి విజిలెన్స్ హెచ్ఓడి (విజిలెన్స్)ఎస్.వి.మురళీధర్ రాజు, సింగరేణి విజిలెన్స్ అధికారులు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య విభాగంలో నవ లిమిటెడ్ సేవలు అభినందనీయం

- నవలిమిటెడ్ ఎల్.వి.పి.ఐ ఆధ్వర్యంలో
- విద్యార్థులకు కంటి వైద్య సేవలు



**భద్రాద్రి కొత్తగూడెం :**
పాల్వంచ నవ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నవలిమిటెడ్, ఎల్.వి.పి.ఐ సంయుక్తంగా పాల్వంచ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మండల పరిషత్ హైస్కూల్ ఎర్రగుంట నందు కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా డి.వాసంతి, జిల్లా విద్యశాఖధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మౌలిక సదుపాయలు కల్పించడంలో 'నవ' లిమిటెడ్ కృషిని కొనియాడారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ యన్ సురేష్ చంద్ర, ఎల్.వి.ప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ సి.దేవి చంద్రరావు, సి.ఎస్.ఆర్ మేనేజర్ సి.హెచ్.శ్రీనివాసరావు, పాఠశాల హెచ్.ఎమ్ పి.సుధారాణి, పాఠశాల సిబ్బంది, సిఎస్.ఆర్ సిబ్బంది, నవభారత్ కంటి వైద్య సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్ రద్దు చేస్తే కాంగ్రెస్ సర్కార్ పీఠాలు కూలుతయ్ బీసీ సంఘాల నేతల హెచ్చరిక



**హైదరాబాద్:** నేడు హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ సమస్య–భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం జరిగింది. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ (బీసీ జేఏసీ చైర్మన్) బండారు దత్తాత్రేయ (హర్యానా మాజీ గవర్నర్), సిరికొండ మధుసూదనాచారి, ఎల్ రమణ (బీఆర్ఎస్) నెల్లికంటి సత్యం (సిపిఐ) నిజ్జన రమేష్ (టీజేఎస్) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ఫీజు రియంబర్స్‌మెంట్ రద్దు చేసి కాంగ్రెస్ బీసీల ద్రోహానికి పాల్పడుతుందని, బీసీలకు అన్యాయం చేయాలని ఉద్దేశంతోనే రాష్ట్ర హైకోర్టులో ఫీజు రియంబర్స్‌మెంట్ కేసులో కనీసం అడ్వకేట్ జనరల్ హాజరు కాకుండా కావాలనే ఫీజుల రద్దుకు సంబంధించిన తీర్పు రావాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తలేదని ఈ విద్యా సంవత్సరం జరిగే ఇంజనీరింగ్ అడ్మిషన్లు ఉత్తీర్ణత అయిన 50వేల మంది బడుగు విద్యార్థులు ఇంజనీరింగ్ కౌన్సిల్ లో పాల్గొనలేదని ఆయన తెలిపారు, ఇటీవల ప్రపంచ బ్యాంక్ భారతదేశంలో మొదటి ఆదాయం కలిగిన రాష్ట్రం తెలంగాణ అని ప్రకటిస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఖజానా ఖాళీ అనడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనం అన్నారు, 9 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వ స్పందించడం లేదని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల సత్తా ఏందో చూపించడానికి ఈనెల 20వ తేదీన హైదరాబాదులో విద్యార్థుల మిలియన్ మార్చ్ నిర్వహించి తీరుతామని హెచ్చరించారు.

## బాధితులకు చిత్తశుద్ధితో న్యాయం చేయాలి




- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం :**
ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్, స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు జిఆర్ఎం, ఎంఆర్ఎం సంబం ధించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల్లో ప్రమేయం లేకపోయినా దర్యాప్తు ప్రక్రియలో బ్యాంకు ఖాతాలు లేదా నగదు ఫ్రీజ్ అయిన పౌరులు జిఆర్ఎం ద్వారా తమ వినతులను సంబంధిత బ్యాంకులకు సమర్పించుకోవచ్చని సంబంధిత అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు అర్హులైన వారి బ్యాంకు ఖాతాలను డీ–ఫ్రీజ్ చేయడం లేదా ఫ్రీజ్ అయిన నగదును విడుదల చేసే చర్యలు చేపడతారని వివరించారు. అలాగే సైబర్ మోసాలకు గురైన బాధితులకు కోల్పోయిన నగదును త్వరితగతిన పునరుద్ధరించేందుకు ఎంఆర్ఎం మాడ్యూల్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రూ.50,000 లోపు అర్హత కలిగిన ఫ్రీజ్ అయిన మొత్తాన్ని కోర్టు ఉత్తర్వులు లేకుండానే నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం బాధితులకు తిరిగి అందించే అవకాశం ఈ విధానంలో ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ జిఆర్ఎం, ఎంఆర్ఎం మాడ్యూళ్లను సమర్థవంతంగా వినియోగించి ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకులు దర్యాప్తు అధికారులతో సమన్వయం పెంచి సైబర్ నేరాల బాధితులకు వేగంగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో సైబర్ సెల్ సీఐ జితేందర్, పోలీసు అధికారులుసైబర్‌వారియర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రేయస్ అయ్యర్ భారీ జంప్

ఒకపక్క టీమిండియా వరుస పరాజయాలు అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయి. మైదానంలో జట్టు సమష్టి వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సమన్వయ లోపం స్పష్టంగా తెలుస్తోంది. ఇలాంటి గడ్డు కాలంలోనూ భారత ఫ్యాన్స్‌కు ఒక చల్లని కబురు అందింది. తాజాగా విడుదలైన ఐసీసీ మెన్స్ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు, ముఖ్యంగా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ సాధించిన ప్రగతి ఇప్పుడు క్రీడా వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. జాగ్రన్ (జీుస్త్రతీుఅ) నివేదిక ప్రకారం.. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో శ్రేయస్ అయ్యర్ ఏకంగా 425 స్థానాలు ఎగబాకి అందరినీ ఆశ్చర్యపరిచాడు. జట్టు వరుసగా ఓడిపోతున్న సమయంలో ఒక ఆటగాడు ర్యాంకింగ్స్‌లో ఇంత భారీ జంప్ చేయడం సాధారణ విషయం కాదు. మరోవైపు యువ సంచలనాలు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ కూడా బ్యాటింగ్ జాబితాలో అగ్రస్థానాల్లో కొనసాగుతూ సత్తా చాటుతున్నారు. అయితే, అందరి దృష్టి మాత్రం అయ్యర్ అనూహ్య జంప్ పైనే పడింది. జట్టు ఓడిపోయినా అయ్యర్ ర్యాంక్ ఎలా పెరిగింది? అన్నది ఇప్పుడు సగటు అభిమాని మదిలో మెదులుతున్న ప్రశ్న. ఐసీసీ ర్యాంకింగ్స్ విధానం చాలా సంక్లిష్టమైన అల్గారిథమ్‌పై పనిచేస్తుంది. కేవలం మ్యాచ్ రిజల్ట్‌ను మాత్రమే ఇది పరిగణనలోకి



తీసుకోదు. పిచ్ స్వభావం, ప్రత్యర్థి బౌలర్ల నాణ్యత, జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆడిన ఇన్నింగ్స్.. వీటన్నింటికీ అదనపు పాయింట్లు ఇస్తుంది. టాప్ ఆర్డర్ త్వరగా పెవిలియన్ చేరుతున్న సమయంలో శ్రేయస్ అయ్యర్ క్రీజులో నిలబడి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించే బాధ్యత తీసుకున్నాడు. ఇండియా హెరాల్డ్ విశ్లేషణ ప్రకారం.. ఇక్కడే అయ్యర్‌కు ఐసీసీ రేటింగ్స్ కలిసొచ్చాయి. భారీ సెంచరీలు చేయకపోయినా, ప్రెజర్ సిట్యువేషన్‌లో అతను సాధించిన పరుగులు, నిలకడైన స్ట్రైక్ రేట్ అతని రేటింగ్ పాయింట్లను అమాంతం పెంచేశాయి. ఓడిపోయిన మ్యాచ్‌లలో కూడా జట్టు స్కోరులో అతని వ్యక్తిగత కంట్రిబ్యూషన్ గణనీయంగా ఉండటమే ఈ 425 స్థానాల జంప్‌కు ప్రధాన కారణం. క్లిష్ట పరిస్థితుల్లో ఆడిన ఇన్నింగ్స్‌కు పాయింట్ల లెక్కింపులో అత్యధిక ప్రాధాన్యత దక్కుతుంది. బలమైన బౌలింగ్ లైనప్ ఉన్న జట్లపై ఆడే ఇన్నింగ్స్‌లకు కూడా ర్యాంకింగ్స్‌లో అదనపు రేటింగ్ దక్కుతుంది. ఇటీవల టీమిండియా ఆడిన మ్యాచ్‌లలో పిచ్‌లు బౌలర్లకు అనుకూలించాయి. ఇలాంటి కఠినమైన పిచ్‌లపై పేసర్లను, స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ అయ్యర్ చేసిన పరుగులు అతని ర్యాంక్ మెరుగుదలకు దోహదపడ్డాయి. డాట్ బాల్స్ శాతం తగ్గించుకుంటూ, సింగిల్స్, డబుల్స్‌తో స్ట్రైక్ రొటేట్ చేయడం ద్వారా అతను ఐసీసీ అల్గారిథమ్‌లో అత్యధిక మార్కులు కొట్టేశాడు. ఈ ర్యాంకింగ్స్‌లో శ్రేయస్ అయ్యర్‌తో పాటు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మల ప్రదర్శన కూడా హైలైట్ అయింది. టాప్ బ్యాటింగ్ స్పాట్స్‌లో వీరు స్థిరంగా కొనసాగుతున్నారు.





# నాటింగ్ హామ్‌లో టీమిండియా ఘోర ఓటమి

ఇంగ్లాండ్‌తో మూడో టీ20 మ్యాచులో భారత్ చిత్తుగా ఓడిపోయింది. మంగళవారం నాటింగ్ హామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో ఏకంగా 125 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. 11.4 ఓవర్లలో 76 పరుగులకు కుప్పకూలింది. దీంతో టీ20ఐ చరిత్రలో రెండో అత్యల్ప స్కోరు నమోదు చేసింది. ఈ విజయంతో ఐదు మ్యాచుల సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ తిరుగులేని 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. గత రెండు మ్యాచులలో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కానీ ఈ మ్యాచులో మాత్రం బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత నిదానంగా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ ఆ తర్వాత ధాటిగా బ్యాటింగ్ చేసింది. తొలి ఓవర్ మెయిడెన్ చేసిన ఫిలిప్ సాల్ట్ చివర్లో బ్యాట్ ఝుళిపించాడు. 44 బంతుల్లో 70 పరుగులు చేశాడు. జోస్ బట్లర్ (36), సామ్ కర్రన్ (41) రాణించడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హర్షిత్ రాణా 2, ప్రిన్స్ యాదవ్ 2, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు. అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భారత్‌ను జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్ కోలుకోలేని దెబ్బ తీశాడు. అభిషేక్ శర్మ (10)ని జోష్ టంగ్ ఔట్ చేయగా.. జోఫ్రా ఆర్చర్ వైభవ్ సూర్యవంశీ (5 బంతుల్లో 13 రన్స్)ని బుట్టలో వేసుకున్నాడు. ఇషాన్ కిషన్ (13), శ్రేయస్ అయ్యర్ (5), అక్షర్ పటేల్ (10) కూడా స్వల్ప వ్యవధిలోనే ఔట్ అయ్యారు. దీంతో పవర్ ప్లే ముగిసేలోపే భారత్ ఐదు వికెట్లు కోల్పోయింది. తిలక్ వర్మ (3), హర్షిత్ రాణా (9), శివమ్ దూబె (2) కూడా విఫలం కావడంతో టీమిండియా 11.4 ఓవర్లలో 76 పరుగులకు కుప్పకూలింది. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 4 వికెట్లు, జోఫ్రా ఆర్చర్ 3 వికెట్లు తీశారు. ఆదిల్ రషీద్ 2, విల్ జాక్స్ ఒక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్‌లో 2-0తో తిరుగులేని ఆధిక్యంలోకి వెళ్లింది. నాలుగో టీ20 మ్యాచ్.. గురువారం జరగనుంది. నాటింగ్ హామ్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో భారత్ చిత్తుగా ఓడిపోవడం అభిమానులను షాక్‌కు గురి చేసింది. ఈ మ్యాచ్ అప్డేట్స్ గురించి తెలుసుకోవడానికి ఆసక్తి కనబర్చారు. దీంతో కీవర్డ్ 2 మిలియన్లకుపైగా సెర్చ్ వాల్యూమ్‌తో గూగుల్ ట్రెండ్స్‌లో టాప్‌లో నిలిచింది.

# సంజు శాంసన్ ఫామ్ కోల్పోయాడు

- అందుకే వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకున్నాం
- టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడి

202 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత్ కేవలం 76 పరుగులకే ఆలౌట్ కావడంతో, టీ20 ప్రపంచకప్ 2026 హీరో సంజు శాంసన్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుండి పక్కన పెట్టడంపై పెద్ద ఎత్తున ప్రశ్నలు వెల్లువెత్తాయి. ఈ వివాదాస్పద నిర్ణయంపై గంభీర్ స్పందిస్తూ.. జట్టు ఎంపిక విషయంలో తనకు, సంజు శాంసన్‌కు మధ్య పూర్తి స్పష్టత ఉందని, అయితే ఆ అంతర్గత సంభాషణను తాను బహిర్గతం చేయలేనని స్పష్టం చేశారు. టీ20 ప్రపంచకప్‌లో అద్భుతంగా



రాణించిన శాంసన్, ఆ తర్వాత ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో వరుసగా 5, 0, 1 పరుగులకే పరిమితమై ఫామ్ కోల్పోయాడు. అతని స్థానంలో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకున్నారు. మొదటి విషయం ఏంటంటే, సంజు శాంసన్‌కు జట్టులో తన పాత్ర గురించి ఎలాంటి స్పష్టత కావాలో, అది నా వైపు నుండి అతనికి ఇప్పటికే అందించబడింది. ఇది పూర్తిగా ఒక ఆటగాడికి, హెడ్ కోచ్‌కు మధ్య జరిగిన వ్యక్తిగత సంభాషణ, ఇది బయటకి రాదు. సంజు విషయంలో మాకు పూర్తి క్లారిటీ ఉంది. భారత్ తరఫున అతను చేసిన ప్రదర్శన అసాధారణమైనది. కానీ, కొన్నిసార్లు ఒక నిర్దిష్ట ఆటగాడి ప్రస్తుత ఫామ్‌ను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అతడు ఈ సిరీస్‌లో మళ్లీ ఆడే అవకాశాలు కూడా ఉన్నాయి' అని గంభీర్ స్పష్టం చేశాడు. టీమ్ కాంబినేషన్, ప్రస్తుత ఫామ్, ఫలితాల ఆధారంగానే ఈ మార్పులు చేయాల్సి వచ్చిందని గంభీర్ సమర్థించుకున్నారు. శాంసన్‌కు టీ20 ప్లాన్స్‌లో తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెబుతూనే, ప్రస్తుతానికి ఫామ్‌కు ప్రాధాన్యత ఇవ్వక తప్పలేదని కోచ్ తేల్చి చెప్పారు.

# ఇంగ్లండ్‌లో బౌలింగ్ చేయడం చాలా ఈజీగా అనిపిస్తుంది

## స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ పిచ్‌లతో పోలిస్తే ఇంగ్లండ్ పరిస్థితులు బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ అన్నాడు. భారత్‌లో చిన్న బౌండరీలు, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌ల వల్ల బౌలర్లకు తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉండదని, ఇంగ్లండ్‌లో మాత్రం పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉంటాయని చెప్పాడు. ఇదే భారత బ్యాటర్లకు ఇబ్బందిగా మారిందని పరోక్షంగా వెల్లడించాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం రాత్రి ట్రెంట్ బ్రిడ్జ్‌లో వేదికగా జరిగిన మూడో టీ20లో టీమిండియా 125 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఆర్చర్.. మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'ఇంగ్లండ్‌లో బౌలింగ్ చేయడం చాలా ఈజీగా అనిపిస్తుంది. ఐపీఎల్‌లో మాత్రం కొన్ని సందర్భాల్లో 200 పరుగులు కూడా సురక్షితం కాదు. కానీ ఇక్కడ బౌలర్లకు పరిస్థితులు కొంత అనుకూలంగా ఉంటాయి. పిచ్ నుంచి బౌన్స్ లభిస్తుంది. రాంగ్ డెలివరీని కూడా కొన్నిసార్లు ఫీల్డర్లు రక్షించగలరు. భారత్‌లో బౌలర్లు ఎలాంటి చిన్న తప్పు చేసినా వెంటనే భారీ షాట్ల రూపంలో శిక్ష పడుతుంది. అందుకే అక్కడ బౌలింగ్ చేయడం కఠినంగా ఉంటుంది. ఇంగ్లండ్ పిచ్‌లపై 200 పరుగులు సాధిస్తే విజయం దాదాపు ఖాయం. మా బౌలర్లు కొత్త బంతితో దాడి చేయగలిగారు. సరైన లైన్, లెంగ్త్ దొరికితే ఈ వికెట్‌పై వికెట్లు రావడం సహజం. ఐపీఎల్‌లో ఒక్కోసారి 200 పరుగులు చేసినా విజయం దక్కదు. కానీ ఇంగ్లండ్ పరిస్థితుల్లో బౌలర్లకు కాస్త వెసులుబాటు ఎక్కువగా ఉంటుంది.'అని జోఫ్రా ఆర్చర్ చెప్పుకొచ్చాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో తన సహచరుడైన 15 ఏళ్ల భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీతో సాగుతున్న పోరుపై కూడా ఆర్చర్ స్పందించాడు. మాంచెస్టర్ మ్యాచ్‌లో తొలి బంతికే తనను సిక్సర్ కొట్టిన వైభవ్‌ను, ఈ మ్యాచ్‌లో ఆర్చర్ 13 పరుగుల వద్ద పెవిలియన్‌కు పంపాడు. ప్రస్తుతం ఇద్దరి మధ్య పోటీ సమంగా ఉందని ఆర్చర్ సరదాగా అన్నాడు. 'ఇప్పుడు ఇద్దరం సమానమే. ఇంకా రెండు మ్యాచ్‌లు





మిగిలి ఉన్నాయి. చివరికి ఎవరు మెరుగ్గా రాణిస్తారో చూద్దాం.' అని నవ్వుతూ చెప్పాడు. ఈ మ్యాచ్‌లో జోఫ్రా ఆర్చర్ 29 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా.. మరో పేసర్ జోష్ టంగ్ 38 పరుగులకు 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఈ ఇద్దరూ గంటకు 144 కిలోమీటర్ల వేగంతో బంతులు విసిరి, పిచ్ నుంచి లభించిన అదనపు బౌన్స్‌ను చక్కగా ఉపయోగించుకున్నారు. ఐర్లాండ్‌తో సిరీస్ ఓడిపోయిన శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు.. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో వెనుకంజలో నిలిచింది. తొలి మ్యాచ్ వర్షం వల్ల రద్దు కాగా.. నాలుగో టీ20 మ్యాచ్ గురువారం బ్రిస్టల్‌లో జరగనుంది. ఈ సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే భారత్ ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి.

# క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లిన అర్జెంటీనా!

2026 ఫీఫా ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లేందుకు అర్జెంటీనా, ఈజిప్ట్‌ను 3-2 తేడాతో ఓడించింది. చివరి నిమిషాల్లో అర్జెంటీనా మ్యాచ్‌ను తమ వైపు తిప్పుకుంది. లియోనెల్ మెస్సీ, ఇతర అర్జెంటీనా ఆటగాళ్లు చివరి నిమిషాల్లో అద్భుతంగా ఆడారు. మహమ్మద్ సలాహ్ సారథ్యంలోని ఈజిప్ట్ జట్టు అర్జెంటీనా అభిమానులను ఉత్కంఠకు గురిచేసినా, సూపర్ 8లోకి వెళ్లడంలో విఫలమైంది. అర్జెంటీనా చివరిసారిగా 2018లో క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయింది. 2026 ప్రపంచ కప్‌లో కూడా ఈజిప్ట్ మెస్సీ జట్టును ఓడించింది, కానీ లియోనెల్ మెస్సీ, క్రిస్టియన్ రొమెరో, ఎంజో ఫెర్నాండెజ్ అర్జెంటీనాను గెలిపించడంలో సహాయపడ్డారు. మ్యాచ్‌లో ఈజిప్ట్ తరఫున తొలి గోల్ 15వ నిమిషంలో యాసర్ ఇబ్రహీం చేసి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. 67వ నిమిషంలో ముస్తఫా జికో రెండో గోల్ చేసి ఈజిప్ట్‌కు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. 78వ నిమిషం వరకు ఈజిప్ట్ 2-0 ఆధిక్యంలోనే కొనసాగింది. ప్రపంచ కప్ వంటి అధిక ఒత్తిడి గల మ్యాచ్‌లలో గోల్స్ చేయడం కష్టం, కానీ 79వ నిమిషంలో క్రిస్టియన్ రొమెరో గోల్ చేయడంతో అర్జెంటీనా ఆశలు మళ్లీ చిగురించాయి. కేవలం నాలుగు నిమిషాల తర్వాత, లియోనెల్ మెస్సీ తన 21వ ప్రపంచ కప్ గోల్‌ను సాధించాడు. అయితే, అదే మ్యాచ్‌లో 19వ నిమిషంలో మెస్సీ పెనాల్టీని కోల్పోయాడు. ఆ క్షణంలో అక్కడి వాతావరణం ఎంతలా ఉందంటే, మొత్తం మైదానం నిశ్శబ్దంగా ఉండిపోయింది. మ్యాచ్ సమయం ముగిసే వరకు మ్యాచ్ 2-2తో సమంగానే కొనసాగింది. అదనపు సమయం తర్వాత, 93వ నిమిషంలో ఎంజో ఫెర్నాండెజ్ అర్జెంటీనా తరఫున మ్యాచ్‌లో మూడో, నిర్ణయాత్మక గోల్‌ను సాధించాడు. అర్జెంటీనా డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఫీఫా ప్రపంచ కప్ 2026లోకి అడుగుపెడుతోంది. మెస్సీ జట్టు ఇప్పుడు వరుసగా రెండో టైటిల్, మొత్తంగా నాలుగో టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి కేవలం మూడు విజయాల దూరంలో ఉంది. క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన ఏడో జట్టుగా అర్జెంటీనా నిలిచింది. అంతకుముందు, ఫ్రాన్స్, మొరాకో, స్పెయిన్, బెల్జియం, ఇంగ్లాండ్, నార్వే ఇప్పటికే చివరి ఎనిమిది జట్లలో తమ స్థానాలను సురక్షితం చేసుకున్నాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో అర్జెంటీనా ఇప్పుడు స్విట్జర్లాండ్, కొలంబియా మధ్య జరిగే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ విజేతతో తలపడుతుంది. ఈ మ్యాచ్ సందర్భంగా, లియోనెల్ మెస్సీ ఒక తప్పు చేశాడు. నిజానికి, అంత కీలకమైన మ్యాచ్‌లో మెస్సీ పెనాల్టీని గోల్‌గా మార్చడంలో విఫలమయ్యాడు. 15వ నిమిషంలో ఈజిప్ట్ 1-0 ఆధిక్యం సాధించగా, 19వ నిమిషంలో అర్జెంటీనాకు పెనాల్టీ లభించింది. అయితే, మెస్సీ ఆ పెనాల్టీని మిస్ చేశాడు. ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్‌లో కూడా మెస్సీ ఒక పెనాల్టీని మిస్ అయ్యాడు. ఈజిప్ట్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా అదే జరిగినప్పుడు, స్టేడియం మొత్తం నిశ్శబ్దమైపోయింది. ప్రతి ఒక్కరూ, "ఓరి దేవుడా, మెస్సీ! నువ్వేం చేశావు?" అని ఆశ్చర్యపోయారు. ఆరు ప్రపంచ కప్ టోర్నమెంట్లలో మెస్సీ పెనాల్టీని గోల్‌గా మార్చడంలో విఫలమవడం ఇది నాలుగోసారి. లియోనెల్ మెస్సీ 2006లో తన ప్రపంచ కప్ అరంగేట్రం చేసాడు. అతను 2026లో తన ఆరో ప్రపంచ కప్‌లో ఆడుతున్నాడు. గత 20 ఏళ్లలో మెస్సీ పెనాల్టీని స్కోర్ చేయడంలో విఫలమవడం ఇది నాలుగవసారి. అతను ఆరు ప్రపంచ కప్‌లలో నాలుగు పెనాల్టీలను మిస్ అయ్యాడు. ప్రపంచ కప్‌లలో అత్యధిక గోల్స్ చేసిన రికార్డు మెస్సీ పేరిట ఉన్నప్పటికీ, నాలుగు పెనాల్టీలను మిస్ అయిన రికార్డు అతని కెరీర్‌పై చెరగని మచ్చగా కూడా గుర్తుండిపోతుంది.



# రాకాను వదులుకున్న ప్రీతి ముకుందన్



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ చిత్రంలో నటించే అవకాశాన్ని ప్రీతి ముకుందన్ వదులుకున్నట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై అట్లీ స్పందించారు. 'హృదయం మురళి' సినిమా ట్రైలర్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. నేను ప్రీతి నటనకు పెద్ద అభిమానిని. నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాకా'లో ఒక కీలక పాత్ర కోసం మొదట ఆమెనే సంప్రదించాను. అప్పటికే ఆమె బిజీగా ఉండటంతో మాకు డేట్స్ కేటాయించలేక పోయింది. దీంతో ఈ ప్రాజెక్టును ఆమె వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ప్రీతి రిజెక్ట్ చేసిన ఈ కీలక పాత్రను మలయాళ నటి ఫెమినా జార్జ్‌కు ఆఫర్ చేసినట్లు అట్లీ స్పష్టం చేశారు. ఆ పాత్రకు సంబంధించిన వివరాలను మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉంచారు. 'కన్నప్ప'తో ఇండస్ట్రీకి పరిచయమైన ప్రీతి ముకుందన్ ఇటీవల 'బ్లాస్ట్'తో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు తమిళ రొమాంటిక్ కామెడీ 'హృదయం మురళి'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. జులై 10న విడుదల కానుంది.




# 'టాక్సిక్' నుంచి తొలి పాట విడుదల

యశ్ హీరోగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్' నుంచి 'తబాహి' పేరుతో తొలి వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. పాటలో యశ్, కియారాల జోడీ, వారి మధ్య చిత్రీకరించిన సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. విజువల్స్ పరంగా పాట బాగుందని చెప్పచ్చు. ఈ పాట తెలుగు వెర్షన్‌కు ప్రముఖ గీత రచయిత రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు.

గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా వంటి భారీ తారాగణం నటిస్తోంది. రవి బస్రూర్, తనిష్క్ బాగ్చీ సంగీతం అందిస్తున్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై యశ్ స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# ఎమోషనల్ రొమాంటిక్ డ్రామా.. హృదయ మురళి




కోలీవుడ్ యంగ్ హీరో అథర్వ మురళి, మలయాళ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హృదయం మురళి' . ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక యువకుడి జీవితంలో ఎదురయ్యే వన్-సైడెడ్ లవ్, భావోద్వేగాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. జీవితం ముందుకు సాగుతున్నా కొన్ని జ్ఞాపకాలు, భావాలు ఎప్పటికీ చెరిగిపోవనే పాయింట్ తో ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, కాయదు లోహర్ కథానాయికలుగా నటిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఎస్ దాదాపు 22 ఏళ్ల తర్వాత మళ్లీ నటుడిగా కనిపసించడం విశేషం. అంతేకాకుండా ఈ సినిమాకు థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగులో అందిస్తుండగా, జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

# నవీన్ పోలిశెట్టి సినిమాకు తమిళ దర్శకుడు

ఈ సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు' చిత్రంతో ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించారు హీరో నవీన్ పొలిశెట్టి. ఇది ఆయన కెరీర్‌లో రూ.100కోట్ల వసూళ్లు సాధించిన తొలి సినిమాగా పేరు తెచ్చుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఆయనతో ఓ సినిమా చేయబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే ఇప్పుడాయన తదుపరి చిత్రం కోసం ఓ తమిళ దర్శకుడితో చేతులు కలుపుతున్నట్లు తెలిసింది. 'సైరన్' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన ఆంటోని భాగ్యరాజ్‌తో తను కలిసి పని చేయనున్నట్లు సమాచారం. దీన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ చిత్రంపై స్పష్టత వచ్చే అవకాశముంది.





# సుకుమార్ స్కూల్ నుంచి మరో దర్శకుడు

## బాబీ దర్శకత్వంలో సిద్ధూ జొన్నలగడ్డ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కేవలం విజయవంతమైన సినిమాలు తెరకెక్కించడమే కాకుండా, ఇండస్ట్రీకి పలువురు ప్రతిభావంతులైన దర్శకులను అందించిన గురువుగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన వద్ద శిష్యరికం చేసిన అనేక మంది దర్శకులు ప్రస్తుతం టాలీవుడ్‌లో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. తాజాగా ఆ జాబితాలోకి మరో కొత్త దర్శకుడు చేరనున్నట్లు సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం.. సుకుమార్ సోదరుడి కుమారుడు బాబీ త్వరలో దర్శకుడిగా పరిచయం కానున్నారు. గత కొంతకాలంగా సుకుమార్ వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన బాబీ.. ఆయన సినిమాలతో పాటు పలు ప్రాజెక్ట్‌లలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు పూర్తి స్థాయి దర్శకుడిగా తన తొలి చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బాబీ దర్శకత్వంలో రూపొందనున్న తొలి చిత్రంలో యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించే అవకాశాలు ఉన్నట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కథను సిద్ధుకు వినిపించగా, ఆయనకు నచ్చడంతో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, సుకుమార్ క్యాంప్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడం, కథ కూడా నచ్చడంతో సిద్ధు ఈ సినిమాకు అంగీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ వద్ద పనిచేసిన శిష్యుల తొలి చిత్రాలు ఎక్కువగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లోనే రూపొందాయి. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ బాబీ తొలి సినిమాను కూడా సుకుమార్ నిర్మించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇది విధి నిర్ణయం

## శ్రీలీల గురించి భాగ్యశ్రీ కామెంట్స్ వైరల్!



అఖిల్ అక్కినేని హీరోగా మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన లెనిన్ రిలీజ్ కు రెడీ అవుతున్న వేళ, సినిమా చుట్టూ ఆసక్తికరమైన విషయాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌తో మంచి బజ్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన భాగ్యశ్రీ బోర్సే తాజాగా చేసిన కామెంట్స్ ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం మొదట శ్రీలీలను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. అయితే కొన్ని కారణాల వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో, అవకాశాన్ని భాగ్యశ్రీ బోర్సే అందుకుంది. ఈ నేపథ్యంలో శ్రీలీల చేయాల్సిన సినిమా మీకు రావడం అదృష్టంగా భావిస్తున్నారా? అనే ప్రశ్నకు భాగ్యశ్రీ ఎంతో పరిణితితో స్పందించిందిప్రతి కథ అందులో ఎవరు నటించాలో ముందే నిర్ణయించుకుంటుందని, ఒక పాత్ర ఎవరికి దక్కాలో అది విధే నిర్ణయిస్తుందని, లెనిన్ లో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఈ అవకాశం రావడం వెనుక కూడా ఆ డెస్టినీనే ఉందంటూ ఆమె చెప్పిన మాటలు ఆకట్టుకుంటున్నాయి. మరో హీరోయిన్ చేయాల్సిన పాత్ర తనకు రావడంపై ఎలాంటి పోలికలు లేకుండా, కథపై నమ్మకంతో ఆమె ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటోంది. ఇక భాగ్యశ్రీ కెరీర్ పరంగా చూస్తే లెనిన్ చాలా కీలకమైన సినిమా. గత కొంతకాలంగా ఆమె నటించిన సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ లు అందుకోలేదు. దీంతో ఈ సినిమా ఆమెకు తప్పనిసరిగా హిట్ కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా టాలీవుడ్ లో నిలదొక్కుకోవాలంటే ఈ సినిమా రిజల్ట్ ఆమె కెరీర్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే లెనిన్ రిలీజ్‌కు ముందే భాగ్యశ్రీకు మంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడం విశేషం. టీజర్, ట్రైలర్‌లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, యాక్టింగ్, అఖిల్‌తో కెమిస్ట్రీ ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. సోషల్ మీడియాలో కూడా ఆమె లుక్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా రిలీజ్ తర్వాత ఆమె క్యారెక్టర్‌కు మంచి గుర్తింపు వస్తే, టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు రావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే టీమ్ చేస్తున్న ప్రమోషన్స్ లెనిన్‌పై అంచనాలను మరింత పెంచాయి. అఖిల్ కెరీర్‌లో ఈ సినిమా ఎంత కీలకమో, భాగ్యశ్రీ కెరీర్‌కు కూడా లెనిన్ అంతే ముఖ్యమైన ప్రాజెక్ట్‌గా మారింది. డెస్టినీ తనను ఈ సినిమాకు తీసుకొచ్చిందని చెప్పిన భాగ్యశ్రీకి, అదే డెస్టినీ సక్సెస్ ను కూడా అందిస్తుందా లేదా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జులై 10న ప్రేక్షకుల ముందుకు రానున్న లెనిన్ రిజల్ట్ అఖిల్‌తో పాటు భాగ్యశ్రీ సినీ కెరీర్ కు కూడా కొత్త మలుపు తీసుకురానుందేమో చూడాలి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com